ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్ధిపేట

సిద్దిపేట పట్టణ మెదక్ రోడ్‌లోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌కు, సిద్దిపేట పట్టణ మైత్రివనంలోని మహిళ డిగ్రీ కళాశాలకు మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు విరాళంగా ఇచ్చిన వాటర్ ప్లాంట్‌లను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రారంభించారు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌కు1000 లీటర్ల సామర్థ్యము, మైత్రివనంలోని మహిళ డిగ్రీ కళాశాలకు 100 లీటర్ల సామర్థ్యము గల వాటర్ ప్లాంట్‌లను అందజేశారు. అదేవిధంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ


మెదక్

1

బుధవారం | 01 జనవరి 2025 | www.navatelangana.com

'నూతనోత్సాహం వర్ధిల్లాలి' చిత్రావిష్కరణ

- సుప్రసిద్ధ చిత్రకారులు రుస్తుం



నవతెలంగాణ-సిద్దిపేట

2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో నూతనోత్సాహం వర్ధిల్లాలి, ఇండియన్ యూనిటీ చిత్రాలను అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం బీదల బాధలు, నిరుద్యోగ సమస్యలను పారద్రోలి, యుతరం కొంగ్రొత్త నైపుణ్యాలతో ప్రపంచ నలుమూలలా ఐక్యత, శాంతి అభివృద్ధి జీవనోపాదిలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబీనారుస్తుం, మొహ్మద్ సాధిక్, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, ఎండి రహీం, పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, మీ అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలని కోరుకున్నారు.

దావత్‌లు మానండి... దాతలుగా మారండి

మన్మోహన్ సింగ్, అబ్దుల్ కలామ్ లాంటి వాళ్ళు ప్రభుత్వ పాఠశాలలలో చదువుకున్న వాళ్లే

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్ధిపేట

దావత్‌లు మానండి... దాతలుగా మారండి అనే దానికి చాలా మంది స్పందిస్తున్నారని, యువతకు జీవితాల్లో ఎదగటానికి ఇది చాల కీలకమైన సమయమని, ఫోన్‌ను ఎక్కువగా వాడకూడదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మంగళవారం పీజీ హాస్టల్ లో విద్యార్థులకు దుప్పట్ల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోన్‌లు వచ్చి యువతను చెడగొడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పుస్తకాలు తప్ప వేరే ప్రపంచం లేని రోజుల నుంచి టివిలు వచ్చాయి, టివిలు పోయి కంప్యూటర్లు వచ్చాయి, కంప్యూటర్లు పోయి ఫోన్లు వచ్చాయని, ప్రపంచం మొత్తం మీ చేతుల్లో కనిపిస్తుందని, దాన్ని ఎలా ఉపయోగించుకున్నామనేది మీ చేతుల్లో ఉందన్నారు. బాలకృష్ణ అనే కానిస్టేబుల్ తన భార్య, పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ వార్త వినగానే చాల బాధ అనిపించిందని, ఆ ఆత్మహత్యలకు కారణం ఆన్లైన్ గేమ్స్ ఆడి అప్పుల పాలయ్యాడని, మీరు వాటి జోలికి పోవద్దని సూచించారు. మీ తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని, వారిని తలెత్తుకునేలా చేస్తారా..తల దించుకునేలా చేస్తారో మీ చేతుల్లో ఉందన్నారు. మన్మోహన్ సింగ్ కిరోసిన్ దీపం కింద చదివి ప్రధాన మంత్రి స్థాయికి ఎదిగాడని, మన్మోహన్ సింగ్, అబ్దుల్ కలామ్ లాంటి వాళ్ళు ప్రభుత్వ పాఠశాలలలో చదువుకున్న వాళ్లేనని, కష్టాలు ఎప్పుడు ఉంటాయని, వాటిని అధిగమించి పై స్థాయిలకు ఎదగాలని సూచించారు. ఏదైనా జీవితాల్లో తిరిగివస్తది పోయిన సమయం తిరిగి రాదన్నారు. మీ సమస్యలను నేను అసెంబ్లీలో ప్రస్తావిస్తా మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా కాని మీరు మాత్రం బాగా చదవండని సూచించారు. ఒకప్పుడు అబ్బాయిలు బాగా చదివేది, ఇప్పుడు అమ్మాయిలు రాణిస్తున్నారని, అబ్బాయిలు చదువు మానేస్తున్నారు అది జరగకూడదన్నారు. పట్టుదల ఉంటె పేదరికం, సమస్యలు అడ్డుకావని, మీ లక్ష్యం కోసం మీరు ప్రయత్నించండి, నా వంతుగా మీకు కావాల్సింది నేను చేస్తా అని అన్నారు. యువత డ్రగ్స్‌కి దూరంగా ఉండండని, అది మీ కుటుంబానికి మిమ్మల్ని దూరం చేస్తుందన్నారు.

కోఆపరేటివ్ బ్యాంకు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జోగిపేట

కోపరేటివ్ బ్యాంకు నూతన సంవత్సర క్యాలెండర్‌ను అందోల్, అక్సాన్ పల్లి సొసైటీ చైర్మెన్లు ఎస్.జగన్ మోహన్ రెడ్డి, నరేందర్ రెడ్డి లు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీయేడు లాగే ఈ సంవత్సరం కూడా నూతన సంవత్సర క్యాలెండర్ రూపొందించి రైతులకు ఉపయోగపడేలా కృషిచేసిన బ్యాంకు అధికారులకు అభినందనలు తెలిపారు. కోపరేటివ్ బ్యాంకు సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ ఆషియా, సొసైటీ సీఈవోలు కడల నరసింహులు, ఆంజనేయులు, ఆయా గ్రామాల నాయకులు శివరాజ్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవయ్య గోహెర్, సిబ్బంది భరత్, అంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



- కొత్త సంవత్సరంపై...కొంగొత్త ఆశలు
- 2025కు ఘన స్వాగతం
- అనేక అనుభవాల్ని మిగిల్చిన గడిచిన ఏడాది

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కాల చక్రం గిర్రున తిరుగుతునే ఉంటది. కాల గమనంలో మరో ఏదాది కలిసిపోయింది. గతించిన కాలం తిరిగి రాదన్న బెంగ... జీవితంలోకి మరో కొత్త సంవత్సరం రావడం సంతోషం. కాలంతో పాటు పరుగెత్తే సగటు జీవి కొత్త సంవత్సరంలోనైనా కష్టాలు తీరి మంచి రోజులు రావాలని ఆశిస్తూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ 2025కు ఘన స్వాగతం పలికారు. మనిషి ఏదో సాధించాలన్న పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆ ప్రయత్నం ఫలించనప్పుడు సంబరపడతారు. అది పలాన సంవత్సరంలో జరిగిందన్న జ్ఞాపకాన్ని పదిలపర్చుకుంటారు. 2024లో కలిసొచ్చిందెవరికి... చేదు అనుభవాల్ని మిగిల్చిందెవరికి అనేది ఎవరికి వారే నెమరేసుకున్నారు.

కొత్త సంవత్సరం వచ్చిందంటే తమ జీవితాల్లో ఏదో కొత్త మార్పు వస్తుందని ఆశిస్తాం. అందుకు తగిన ప్రయత్నాలు కూడా చేస్తాం. అయితే ప్రకృతి, పాలకుల తీరును బట్టి మనిషి జీవితంలో మార్పులుంటాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు ప్రజల జీవితాలపై తీవ్రమైన ప్రభావం చూపుతాయి. అధికారంలోకి వచ్చి రెండో సంవత్సరంలోకి అడుగుపెడుతున్నందున కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు కాకుండా ప్రజా సంక్షేమం,అభివృద్ధికి దోహద పడే నిర్ణయాలు చేయాలని ఆశిద్దాం. నూతన సంవత్సరం సందర్భంగా అందరూ హ్యాపీ న్యూయర్ అంటు వేడుకలు చేసుకున్నారు.

2024 భిన్న రాజకీయ పరిణామాలు

2024 సంవత్సరం అనేక అనుభూతుల్నిచ్చింది. అనుకూల, ప్రతికూల అంశాలు ముందుకొచ్చాయి. రాష్ట్రంలో ఎన్నికలు గతేడాది చివర్లో జరిగినా అధికారం కొలువుదీరి, పరిపాలనా వ్యవస్థ గాడిన పడింది మాత్రం 2024 ప్రారంభ దశలో అని చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొన్ని సంక్షేమ పథకాలు షురూ అయ్యాయి. పదేళ్ల బీఆర్ఎస్ అధికారంలో కోల్పోయిన మొదటి ఏడాదిలో అనేక ఒడిదొడుకులకు గురైంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క సీటుకే పరిమితమై కాస్త వెనకడుగేయగా బీఆర్ఎస్ మాత్రం రెండు చోట్ల ఓటమిని చవిచూసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్య బీజేపీ కాస్త లాభపడిందనే చెప్పాలి. అసెంబ్లీ ఎన్నికల్లో కనీస ఓటు బ్యాంకు కూడా పొందనప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం మెదక్‌ను కైవసం చేసుకుంది. ఇక పార్టీల పరిస్థితిని చూస్తే అధికారం చేపట్టిన కాంగ్రెస్‌లో కాస్త జోష్ పెరిగింది. పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నందున క్యాడర్, లీడర్లు డీలా పడి పోయారు. అధికారం వచ్చాక మాత్రం కాంగ్రెస్ పార్టీ పుంజుకుందనే చెప్పాలి. క్షేత్ర స్థాయిలో క్యాడర్ పెరగడంతో పాటు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల్లో అత్యధికులు హస్తం గూటికి చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీ కాస్త బలపడింది. అధికారం కోల్పోయే సరికి బీఆర్ఎస్‌లో మాత్రం జోష్ తగ్గింది. ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఉన్నా హరీశ్‌రావు తప్ప మరో నేత జోష్‌గా పనిచేస్తున్న పరిస్థితిలేదు. పేరుకు ఆరుగురు పేరుకు ఆరుగురున్నా సీఎం బయటికి రావట్లేదు. మిగతా నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నామా అంటే ఉన్నాం అన్నట్లుగానే పార్టీలో ఉంటున్నారు. ఇటీవల ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు, ఆందోళనలు చేసినా ఎమ్మెల్యేలు పెద్దగా పట్టించుకోలేదు. హైడ్రా ఎఫెక్ట్‌తో అమీన్‌పూర్, మల్కాపూర్‌లో జరిగిన కూల్చివేతలతో కాంగ్రెస్‌కు కాస్త చెడ్డపేరొచ్చింది. రైతు రుణమాఫీ, భరోసా అందించడంలోనూ ఆలస్యమైంది. వీటిని బీఆర్ఎస్ ఎత్తిచూపుతూ ఆందోళనలు చేయగల్గుతుంది. జనంలో కేసీఆర్ గురించి మళ్లీ చర్చ జరగడం మొదలవ్వడం గులాబీ శ్రేణులకు శుభసూచికంగా చెప్పుకుంటున్నారు.

కొత్త సంవత్సరంలో ఎన్నో ఆశలు

వేతన జీవులు కొత్త సంవత్సరంలోనైనా జీతభత్యాలు పెరగాలని కోరుకుంటారు. తమ శ్రమను గుర్తించి తగిన ప్రతిఫలం ఇవ్వాలని ఆశిస్తారు. కేంద్రం 4 లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికుల హక్కుల్ని కాలరాసింది. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను సవరించకుండా మోసం చేసింది. రెండు ప్రభుత్వాలు కూడా కార్మిక వర్గం పట్ల నిర్లక్షంగానే వ్యవహరించాయి. అందుకే కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు సాగించారు. కనీసం ఈ ఏడాదిలోనైనా రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవలను సవరించి రూ.26 వేల వేతనం అందెలా నిర్ణయాలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు. మరో పక్క రైతాంగం సైతం ఎన్నో ఆశలతో ఉన్నారు. గతేడాది ఖరీఫ్, యాసంగీ రెండు సీజన్లు అననుకూల వాతావరణ పరిస్థితులేర్పడ్డాయి. ఖరీఫ్‌లో అకాల వర్షాల వల్ల పంట నష్టమేర్పడింది. రైతు భరోసా అందలేదు. కానీ..! రూ.2 లక్షల రుణమాఫీ అందించింది. ఈ ఏడాది రెండు పంటలూ పండి రైతు ఇంట సిరులు పొంగాలని కోరుకుంటారు. అందుకు ప్రకృతే కాదు పాలకులూ సహకరించాల్సి ఉన్నందున మంచి నిర్ణయాలు తీసుకోవాలని ఆశిద్దాం. భూమిలేని పేదలది ప్రతి ఏటా ఎదురు చూపే అవుతుంది. పేదలకు ఇస్తామన్న రూ.12 వేల ఆర్థిక సహాయం సంక్రాంతి నుంచి అందిస్తే కాస్త ఊరట కల్గుతుంది. అలాగే భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు సైతం అందాలని కోరుకుంటున్నారు.

సంగారెడ్డిలో అల్ప్రాజోలం డ్రగ్ కలకలం





- జహీరాబాద్ మాడిగి ఆర్‌టీఏ చెక్‌పోస్టు వద్ద రూ.56.23 లక్షలు..
- గుమ్మడిదల చెక్‌పోస్ట్ వద్ద రూ.3.5 లక్షల విలువగల అల్ప్రాజోలం పట్టివేత

సంగారెడ్డి జిల్లాలోని చెక్‌పోస్ట్‌ల వద్ద మంగళవారం నిషేధిత అల్ప్రాజోలం డ్రగ్ పెద్ద ఎత్తున పట్టుబడడం కలకలం రేపింది. జహీరాబాద్ మాడిగి ఆర్‌టీఏ చెక్‌పోస్టు వద్ద రూ.56.23 లక్షలు, గుమ్మడిదల చెక్‌పోస్ట్ వద్ద రూ.3.5లక్షల విలువగల అల్ప్రాజోలంను పోలీసులు మంగళవారం పట్టుకున్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి, జహీరాబాద్

గుమ్మడిదల చెక్‌పోస్టు వద్ద పట్టుబడిన డ్రగ్‌కు సంబంధించి ఎస్పీ రూపేష్ కుమార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అల్లాదుర్గం మండలం గడిపెద్దాపురం గ్రామానికి చెందిన డోల్లురి సాయిలు గౌడ సంఘం సొసైటీలో కల్లు డిపోను లీజుకు తీసుకుని వ్యాపారం చేస్తున్నాడు. అయితే అధికంగా డబ్బులు సంపాదించాలని ఆలోచనతో అతని చిన్న నాన్న నారాయణమూర్తికి విషయం తెలిపాడు. ముదిమాణిక్యం గ్రామ వాసి అయిన అశోక్ ఆల్ప్రాజోలం విక్రయిస్తాడని తెలిసి అతన్ని నారాయణమూర్తి సంప్రదించాడు. అతని వద్ద 350 గ్రాముల ఆల్ప్రాజోలం తీసుకొని మంగళవారం రోజున ఉదయం 8 గంటలకు సాయిలుకు అప్పగించాడు. దాన్ని తీసుకుని రిజిస్ట్రేషన్ లేని ఓ బైక్‌పై హైదరాబాద్‌కు సాయిలు వెళ్తుండగా.. నమ్మదగిన సమాచారం మేరకు సీసీఎస్-సంగారెడ్డి, గుమ్మడిదల పోలీసులు గుమ్మడిదల టోల్‌ప్లాజా వద్ద సాయిలును అదుపులోనికి తీసుకున్నారు. అతని వద్ద పట్టుబిన 350 గ్రామాలు అల్ప్రాజోలం విలువ సుమారు రూ 3.5 లక్షలు ఉంటుందని ఎస్పీ తెలిపారు. నిందితుని వద్ద దొరికిన ఒక బైక్, 4 సెల్‌ఫోన్‌లను సైతం సీజ్ చేసినట్టు చెప్పారు. నారాయణమూర్తి, అశోక్‌లను కూడా అదుపులోకి తీసి విచారించగా.. ఏ1 గా ఉన్న గుర్తు తెలియని వ్యక్తి ముత్తంగి వద్దకు వచ్చి ఆల్ప్రాజోలం అమ్మి వెళ్ళేవాడు అని తెలుస్తోందన్నారు. కాగా నిందితులపై కేసు నమోదు చేసినట్టు ఎస్పీ తెలిపారు.

అనంతరం ఎస్పీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.న. ఆల్ప్రాజోలం కలిపిన కల్లు స్లో పాయిజన్ వంటిదన్నారు. ఈ డ్రగ్ మహమ్మారి మత్తులో అనేక మంది విద్యార్థులు తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారన్నారు. మీ పరిసర ప్రాంతాలలో ఏదైనా అనుమానిత, రహస్య కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే.. జిల్లా పోలీసులకు ఎస్-ఎన్ ఏబి నెంబర్ 8712656777కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావు, పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, జిన్నారం ఇన్‌స్పెక్టర్ నయీముద్దీన్, సీసీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాడిగి వద్ద రూ.56.23 లక్షల విలువగల అల్ప్రోజోలం పట్టివేత

కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు వస్తున్న రూ.40 లక్షల ఖరీదైన కారులో అల్ప్రోజోలం టాబ్లెట్స్, కోడినెట్ సిరప్ బాటిళ్లను మాడిగి ఆర్‌టీఏ చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీల్లో భాగంగా జహీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. మెదక్ అసిస్టెంట్ కమిషనర్ జి శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నిషేధిత అల్ప్రోజోలం టాబ్లెట్స్, కోడినెట్ సిరప్ బాటిళ్లను తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు మాడిగి చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీ చేపట్టారు. అందులో భాగంగా ఓ కారులో తనిఖీ చేయగా పెద్దఎత్తున అల్ప్రోజోలం టాబ్లెట్స్, కోడినెట్ సిరప్ బాటిళ్లు పట్టుబడ్డాయి.అందులోరూ.15.95 లక్షల విలువ చేసే 7500 ఆల్ప్రోజోలం టాబ్లెట్లు, రూ. 28 వేల విలువ చేసే 150 నిషేధిత కోడినేట్ సిరప్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాటితోపాటు రూ.40 లక్షల విలువ చేసే కారును కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఎండీ అస్లమ్, ఎండీ అలీమ్‌ఖాన్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కర్ణాటక నుంచి ఆల్ప్రోజోలం టాబ్లెట్లను తీసుకొని వచ్చి మాసబ్‌ట్యాంక్ ప్రాంతంలో అనుమతి లేని షాద్ మెడికల్ షాపులో అమ్మకాలు జరుపుతుంటారని.. మెదక్ అసిస్టేంట్ కమిషనర్ జి .శ్రీనివాసరెడ్డి తెలిపారు . నిషేధిత ఆల్ప్రోజోలం టాబ్లెట్లను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో పరీక్షలు చేయించి వారి నిర్ధారణ అనంతరం కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. .ఆల్ప్రోజోలం టాబ్లెట్లను పట్టుకున్న టీమ్‌లో సీఐ సిహెచ్ చంద్రశేఖర్, ఎస్సై బి.యాదయ్య, కానిస్టేబుళ్లు కెప సతీష్, జె. రామారావు నాయక్, ప్రహ్లాద్‌రెడ్డి, డి. వివేక్, ఖరీప్‌లు ఉన్నారు. ఆల్ప్రోజోలం టాబ్లెట్లను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులను, సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి, మెదక్ డిప్యూటీకమిషనర్ హరికిషన్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అభినందించారు.

దళిత హెడ్మాస్టర్‌పై దాడి శోచనీయం

నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి

సంగారెడ్డిలో మతోన్మాద భూతం దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-సంగారెడ్డి

దళిత హెడ్మాస్టంపై దాడి అత్యంత శోచనీయమని.. ఈ దాడికి పాల్పడిన మతోన్మాద దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద మతోన్మాద భూతం దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. దళిత గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇటీవల రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో హెడ్మాస్టర్ రాములు విద్యార్థులకు లెక్కలు చెప్పే సందర్భంలో అందరికీ అడుగుతున్నట్టే అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థిని ప్రశ్న అడగడమే నేరమైందన్నారు.. ఆ విద్యార్థి అయ్యప్ప స్వాములకు చెప్పడంతో వారందరూ పాఠశాలకు వెళ్లి హెడ్మాస్టర్ రాములు పై కులం పేరుతో అవమానిస్తూ విద్యార్థి కాళ్ళ మొక్కించారన్నారు. అంతటితో ఆగకుండా అక్కడికి వచ్చిన స్వాముల కాళ్లను సైతం మొక్కించారన్నారు. గురువే దైవం కంటే గొప్ప అంటారని.. కానీ మతోన్మాదులు ఆగడాలకు అడ్డు అదుపులేకుండా పోయింద న్నారు.. దీనిని ప్రజాస్వామిక వాదులంతా తీవ్రంగా ఖండించాల న్నారు. దళిత హెడ్మాస్టర్ పై దాడికి పాల్పడిన మతోన్మాద దుండగుల పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి వెంటనే అరెస్టు చేయాలని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గతంలో నిజాంబాద్ జిల్లాలో సైన్స్ బోధిస్తున్న టీచర్ పై దాడి చేశారు దళిత గిరిజన బలహీన వర్గాల ఉద్యోగులు ఉపాధ్యాయులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రోజురోజుకు దాడులు పెరిగిపోతు న్నాయన్నారు ఈ దాడులను వెంటనే అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, ఉపాధ్యక్షులు శివకుమార్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దత్తు, నాయకులు శ్రీనివాస్, శ్రీహరి, నితిన్, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో మరో చారిత్రాత్మక వేతన ఒప్పందం

- రాష్ట్ర అధ్యక్షులు, ఎస్ఈయూ అధ్యక్షులు చుక్క రాములు
- శాండ్విక్ పరిశ్రమలో రూ.18,500 పెరిగిన వేతనం



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మరో చారిత్రాత్మక వేతనం ఒప్పందం జరిగింది. శాండ్విక్ పరిశ్రమలో శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన 14వ చారిత్రాత్మక వేతన ఒప్పందం తను చేసిన రికార్డు తానే తిరగరాసుకుంది. వేతన ఒప్పందం పురస్కరించుకుని మంగళ వారం పరిశ్రమ ఆవరణలో అభినందన సభను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ వేతన ఒప్పందం సందర్భంగా అనేక ఛాలెంజెస్ ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. పరిశ్రమ కాస్ట్ ఎఫెక్టివ్ ఛాలెంజెస్ ఒడిదుడుకులకు లోనవుతున్న తరుణంలో ఉన్న సౌకర్యాలు కాపాడుకుంటూ కొత్తవి సాధించడం అందరికీ ఆమోదయోగ్యమైన చారిత్రాత్మక వేతన ఒప్పందం సాధించి శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ తన రికార్డును తానే అధిగమించిందన్నారు. ఈ వేతన ఒప్పందం ద్వారా వేతనాల్లో సరాసరి నెలకు రూ.18,500 పెరిగిందని దీనికి సహకరించిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ అమలు చేయడానికి పూనుకుంటున్న ప్రస్తుత తరుణంలో కార్మిక వర్గం గరిష్ట ఐక్యత కొనసాగించాల్సిన అవసరముందని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. అనంతరం కార్మికులు డిపార్ట్మెంట్స్ వారీగా రాములు, యూనియన్ టీమ్‌కి తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.పాండురంగారెడ్డి, ఎమ్. మనోహర్, ఎ.వీరారావు, హెచ్.వెంకట్రావు, వి.సదాశివరెడ్డి, యూనియన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు,కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్టల్లోపై ప్రభుత్వం పనితీరు బాగాలేదు

- అసెంబ్లీలో ముఖ్యమంత్రి చెప్పింది హాస్టల్లో అమల్లో లేదు
- విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసలు కావద్దు బాగా చదువుకోవాలి
- పేదరికం విద్యార్థుల కలలకు ఆ అడ్డుకాకూడదు
- విద్యార్థుల మధ్యలో కేక్ కట్ చేస్తున్న హరీష్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ప్రభుత్వ హాస్టలపై రాష్ట్ర ప్రభుత్వం చెప్పే మాటలు చేసే పనులలో పొంతన లేకుండా ఉందని హాస్టల్‌లపై ప్రభుత్వ పనితీరు ఏమాత్రం బాగాలేదని, సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి బీసీ హాస్టల్లో మంగళవారం విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయ్యి వారికి దుప్పట్లు, టీషర్ట్స్ పంపిణీ చేసి కేక్ కట్ చేసి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామంటూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చెప్పారని కానీ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అంతా ఉత్తదేవుందన్నారు. ఉత్తుత్త మాటలు కాకుండా ఆగమాగం నిర్ణయాలు కాకుండా అమలులో సాధ్యమయ్యే నిర్ణయాలు తీసుకుని విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. విద్యార్థుల సమస్యలపై పెండింగులో ఉన్న కాస్మోటిక్ మెస్ ఛార్జీలు విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో, రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా ఆన్లైన్ గేమ్ జోలికి వెళ్లకుండా మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకువచ్చి అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలన్నారు. పేదరికం చదువుకు అడ్డుకాకూడదని పేదరికంలో ఉండి కూడా గొప్ప చదువులు చదువుకున్న అబ్దుల్ కలాం మన్మోహన్ సింగ్ లాంటి వాళ్లను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. దావతులు వద్దు దాతలుగా ముద్దు అన్న పిలుపుతో అనేక ప్రభుత్వ హాస్టళ్లను దత్తత తీసుకొని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రభుత్వ భూములను నిరుపేదలకు పంపిణీ చేసే కోర్టు ఆదేశాలను అమలుపరచాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని శ్రామిక్‌భవన్‌లో పార్టీ జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి. రాంచందర్ అధ్యక్షతన 'ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి- కోర్టు ఆదేశాలను అమలు చేయాలి' అనే అంశంపై మంగళవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ.. పేదలకు ఎందుకు పంచడం లేదన్నారు. పాలకులకు పేదలంటే లెక్క లేదన్నారు. ప్రభుత్వలకు కదలిక రావాలంటే పోరాటాలు తప్ప మరో మార్గం లేదని అన్నారు. ఇదే విషయమై బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినా.. ఈ ప్రభుత్వంలోనూ పేదలకు భూములు పంచలేదన్నారు. నాగిరెడ్డిపల్లిలో ప్రభుత్వ భూములను ఇతర ప్రాంతాలకు చెందిన వారి నుంచి విడిపించి పేదలకు పంచాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించినా.. నేటివరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదో సమాధానం చెప్పాలన్నారు. రెవిన్యూ అధికారులు బాధ్యతారహితంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. కోనేరు రంగారావు కమిటీ సిపార్సుల ప్రకారం 3 నెలల్లో దరఖాస్తుదారుడికి న్యాయం చేయాలంటే.. ఎనిమిదేండ్లు అవుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. బుర్దిపాడ్ గ్రామంలో భూములు ఆక్రమించిన భూ స్వాములపై ఎలాంటి చర్యలు ఉండవని.. కానీ పేదవాడు గుడిసెలు వేసినా, పొలం సాగు చేసినా కేసులు పెడతారంటూ ప్రభుత్వాన్ని విమర్శించారు. పార్టీ రాష్ట్ర మహాసభల్లో భూ సమస్యలపై చర్చించి భవిష్యత్తు బలమైన పోరాటలు రూపొందిస్తామన్నారు. ఈనెల 25 వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ కోరినారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సయ్య, చంద్రన్న, నర్సిములు, లక్ష్మిన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి

బుధవారం | 01 జనవరి 2025 | www.navatelangana.com

నవతెలంగాణ 2025-క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-సదాశివపేట

స్థానిక క్యాంప్ కార్యాలయంలో నవతెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నవతెలంగాణ పత్రిక నిరంతరం ప్రజా పక్షంగా ఉంటూ.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నదని కొనియాడారు. ప్రభుత్వానికి మార్గ నిర్దేశకంగా నిలుస్తున్న దన్నారు. బడుగు బలహీనవర్గాల గొంతుకై.. వారి సమస్యలను వార్తలు రూపంలో ప్రభుత్వానికి అంద జేస్తున్నదన్నారు. నూతన సంవత్సరంలో కూడా ఇలాగే ఉంటూ.. ప్రజా పత్రికై ముందుకు సాగాల న్నారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట రిపోర్టర్ వీరేశం, కొండాపూర్ రిపోర్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన ఎంపీ



నవతెలంగాణ-మనూర్

మండలంలోని బోరంచ గ్రామానికి చెందిన పీరయ్యకు మంజూరైన సీఎం సహాయ నీధి చెక్కును జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ మంగళవారం అందజేశారు. హైదరాబాద్‌లో తన నివాసంలో భాదితుడు పీరయ్యకు రూ.2 లక్షల ఎల్‌ఓసీ చెక్కును ఎంపీ అందజేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. నిరుపేదలకు వైద్య ఖర్చులు భారం కాకుండా సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మనూర్ మాజీ ఎంపీటీసీ రవీందర్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు రాజు నాయక్‌లు ఉన్నారు.

నేడు ఉత్సవాలకు మాజీ మంత్రి రాక

నవతెలంగాణ-న్యాల్‌కల్

రేజింతల్ సిద్ధివినాయక ఆలయ 225వ జయంతి ఉత్సవాల్లో నేడు(బుధవారం) మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొంటారని బీఆర్‌ఎస్ వర్గాలు తెలిపాయి. ఉదయం 10 గంటలకు వారు ఉత్సవాలకు హాజరవుతారని చెప్పారు.

స్వీట్ హౌస్ బేకరీని ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి ఎమ్మెన్నార్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ హౌస్, బేకరీని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నిర్వాహకులతో కలసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు. నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ హౌస్ యాజ మాన్యానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మెన్ కాసాలా బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పీటీసీలు కొండల్ రెడ్డి, మనోహర్ గౌడ్, పుల్లారెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం



నవతెలంగాణ-మనూర్

ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతంగా చేయాలని ఎంపీడీఓ మహేష్ రావు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నాగలిగిద్దా మండలంలోని మోర్గి, గోండేగావ్, షాపూర్, దామర్‌గిద్దా తదితర గ్రామాల్లో మంగళవారం చేపట్టిన సర్వేను పరిశీలించారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరి ఫోటోలు తీయాల న్నారు. ప్రతీ గ్రామంలో ఈ పక్రియ నడుస్తున్నదని.. గ్రామస్తులు సహకరించాలన్నారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఎస్సీ ఎస్టీ, బీసీలకు అన్యాయం



నవతెలంగాణ-హత్నూర

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల ఎస్సీ ఎస్టీ, బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఏఐఎస్ఎస్‌డి రాష్ట్ర ఉపాధ్యక్షులు, దళితరత్న నర్సింగ్‌రాజ్ అన్నారు. దౌల్తాబాద్‌లో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవలే నియామక పత్రాలు ఇచ్చిన టీచర్ ఉద్యోగ నియామకాల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల ఒక జిల్లాలో 6వ ర్యాంక్ వచ్చిన బీసీ- డి అబ్బాయికి స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రంలో ఉద్యోగం రాలేదని.. కానీ 42వ ర్యాంకు వచ్చిన ఓసీ అబ్బాయికి ఉద్యోగం వచ్చిందన్నారు. అదే జిల్లాలో 61వ ర్యాంకు వచ్చిన ఎస్సీ అమ్మాయికి జాబ్ రాలేదు కానీ.. 452వ ర్యాంకు వచ్చిన ఓసీ అమ్మాయికి జాబ్ వచ్చిందన్నారు. మరొక జిల్లాలో 70వ ర్యాంక్ వచ్చిన రవళి అనే బీసీ-బి అమ్మాయికి ఉద్యోగం రాలేదు కానీ 180వ ర్యాంక్ వచ్చిన ఓసీ అమ్మాయికి ఉద్యోగం వచ్చిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలోనూ ఇదే పరిస్థితి ఉన్నదన్నారు. ఇప్పటకైనాఎస్సీ, ఎస్టీ, బీసీలు మేల్కొని.. కలిసికట్టుగా పోరాడాలన్నారు.

కొనసాగుతున్న శివాలయం గోపురం పనులు



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో నూతన నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగా శివాలయంలో ఆలయ గోపురానికి సంబంధించిన పనులు కొనసాగుతు న్నాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆలయాభివృద్ధికి సమిష్టి కృషితో పనులు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఆలయ అభివృద్ధికి నిర్మాణ పనులకు దాతలు మరింతగా ప్రోత్సాహం అందించాలని కోరారు.

సృష్టిని పరిమళించేలా చేసేది మానవత్వమే



నవతెలంగాణ-సదాశివపేట

మానవత్వమే దైవత్వమని.. సృష్టిని పరిమళించేలా చేసేది మానవ త్వమే అని సుక్కల్ల నాగరాజు అన్నారు. జాతీయ క్రిస్టియన్ కమ్యూనిటీలో ఉన్నత పదవిలో ఎన్నుకున్న సందర్భంగా మంగళవారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర గవర్నెన్స్ వింగ్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నుకున్న సందర్భంగా యావత్ దేశీయ క్రిస్టియానిటీ వింగ్ వ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు దక్కిన పదవి, హోదాకు తేడా చూపించకుండా స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అందరి సహాయ సహకారాలతో సమస్యల పరిష్కారానికి నిస్వార్ధ సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. క్రిస్టియా నిటీ వ్యవస్థలో నాయకత్వ నోటులేకుండా అందరిని కలుపుకొని పోవడానికి వినూత్న ప్రణాళికలు రచించి, క్రిస్టియన్ వ్యవస్థను జిల్లా లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచార నిమిత్తం కేటాయిస్తానన్నారు.

ఓవర్ బ్రిడ్జికి బసవేశ్వరుడి పేరు పెట్టాలి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓవర్ బ్రిడ్జికి గురు బసవేశ్వరుడి పేరుపెట్టాలని లింగాయత్ సమాజ్ ప్రధాన కార్యదర్శి ఆర్ సుభాష్ విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ పట్టణం కర్నాటక రాష్ట్రానికి ముఖద్వారం లాంటిది.. అందుకని నూతనంగా నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జికి విశ్వగురు బసవేశ్వర ఓవర్ బ్రిడ్జి అని నామకరణం చేయాలన్నారు.

నారింజ పరివాహక ప్రాంతం పంటలకు అనుకూలం



నవతెలంగాణ-జహీరాబాద్

నారింజ వాగు పరిహాక ప్రాంతం పంటల సాగుకు ఎంతో అనుకూలమైన ప్రాంతమని ఏడీఏ బిక్షపతి అన్నారు. జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో సాగు చేస్తున్న యాసంగి పంటలను మంగళవారం సందర్శించారు. సాయి జొన్న పంటలో కత్తెర పురుగు ను గమనించి దాని నివారణ కొరకు సమగ్ర సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇసుక మరియు సున్నం సమ పాళ్ళలో కలిపి జొన్న సుడిలో పడే విధంగా వేయాలని అదే విధంగా తౌడు మరియు బెల్లం, తయోడి కార్బ్ తో విషపు గుళికలు తయారు చేసుకొని సుడి లో పడేలా వసుకోవాలని తెలిపారు. లేనిచో క్లోరంత్రినిపోల్ లేదా ఇమామెక్టిన్ బెంజొయెట్ పిచికారి చేయాలన్నారు. వాము పంటలో బూడిద తెగులును గమనించి.. దాని నివారణ కొరకు ఎక్స కోణాజోల్ పిచికారి చేయాలన్నారు. ఇక్కడి రైతులు శనగసాయి జొన్న, కుసుమ, చిరు శనగ, అవిశ, ఆవాలు, కట్టే గోధుమ వంటి వైవిధ్య పంటలు సాగు చేస్తు మిగతా ప్రాంత రైతులకు దిక్సూచిగా నిలవడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ భిక్షపతి, మొగుడంపల్లి ఏఓ హస్నొద్దీన్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, ప్రవీణ్ ఏటీ ఎం, అహ్మత్ పాషా, రైతులు కిష్టప్ప, కృష్ణ, సిద్దిరాం, రాములు, స్వమిదాస్, సంగారెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను నారాయణఖేడ్ పట్టణంలో మంగళవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. తనిఖీలో భాగంగా 12 మందు బాటిళ్లు దొరికాయి. నిందితుడు రవికుమార్ బీదర్ నుండి నారాయణ ఖేడ్‌కు అక్రమంగా మద్యం తరలిస్తుండగా మద్యం బాటిల్లను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు కుమారస్వామి, రవికుమార్, వైదోద్దీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెట్లబావుల పునరుజ్జీవానికి కృషిచేయాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

సాంస్కృతిక మైలురాళ్ల వంటి మెట్లబావులను సంరక్షించుకోవాలని, వారసత్వ సంపదను పరిరక్షించుకోవడంతో పాటు వాటి పునరుజ్జీవానికి కృషిచేయాలని ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ యశ్వంత్ రామమూర్తి పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో 'తెలంగాణ మర్చిపోయిన మెట్లబావులు' అనే అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. తెలంగాణ సాంస్కృతిక ప్రకృతి దృశ్యంలో కీలకమైన, ఇంకా తరచుగా విస్మరించబడిన మెట్లబావుల ప్రాముఖ్యతపై దృష్టిసారించి, ఈ ప్రాంతం యొక్క నిర్మాణ వారసత్వం యొక్క గొప్ప అన్వేషణను ఆవిష్కరించారు. తెలంగాణలోని మెట్లబావులను గుర్తించి, వాటిని డాక్యుమెంట్ చేయడానికి అంకితం చేసిన తన విస్తృతమైన ఆరేళ్ల ప్రయాణంపై రామ మూర్తి, తన లోతైన అవగాహనను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ అద్భుతమైన నిర్మాణాల యొక్క చారిత్రక, సామాజిక, ఆర్థిక అంశాలపై పలు వివరాలను వెల్లడించడమే గాక, చరిత్ర అంతటా నీటి సంరక్షణ, సమాజ జీవితంలో వాటి కీలక పాత్రను ఆయన నొక్కి చెప్పారు. ఈ ఉపన్యాసాన్ని విన్న విద్యార్థులకు మెట్లబావుల నిర్మాణ అంశాలపై లోతైన అవగాహనతో పాటు, అమూల్యమైన జ్ఞానాన్ని అందించారు. ఇది ప్రస్తుత ఆర్కిటెక్చర్ విద్యార్థులతోపాటు ఫీల్డ్‌లోని నిపుణులకు ఖచ్చితంగా ప్రయోజనం చేకూరుస్తుందనడంలో అతిశయోక్తి లేదు. తొలుత, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ సీనియర్ ఫ్యాకల్టీ ప్రొఫెసర్ కరుణాకర్.బి, యశ్వంత్ రామమూర్తిని స్వాగతించి, సత్కరించారు. చివరగా, ఆర్కిటె క్చర్ డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా, నిర్మాణ వారసత్వంపై విద్యార్థులకు లోతైన అవగాహనను పెంపొందించడమే గాక, విస్తృత సమాజంలో వారసత్వ పరిరక్షణకు వినూత్న విధానాలను స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ప్రోత్సహిస్తోంది. సౌందర్యాన్ని మెరుగుపరచడంలో ఇంటీరియర్ డిజైనర్ ది కీలక పాత్ర: బందన్ కుమార్ మిశ్రా కార్యాచరణ, సౌందర్యాలను మెరుగుపరచడలో ఇంటీరియర్ డిజైనర్ పాత్ర, వినియోగదారుల అభిరు చులకు అనుగుణంగా అంతర్గత డిజైన్లను రూపొందించడంలో వారి కీలక భూమికలను గీతం స్కూల్ ఆఫ్ డైరెక్టర్ బందర్ కుమార్ మిశ్రా వివరించారు. కడపలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. సమకాలీన ఆర్కిటెక్చర్ లో ఇంటీరియర్ డిజైనర్ పాత్ర, వారి బాధ్యతలు, బహుముఖ స్వభావాల గురించి అక్కడి విద్యార్థులకు డాక్టర్ మిశ్రా లోతైన అవగాహనను కల్పించారు.

మెటల్‌కుంటలో ఘనంగా ప్రేమ విందు కార్యక్రమం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మెటల్‌కుంట గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో తాజా మాజీ సర్పంచ్ పీటర్ రాజు, లెజెండ్స్ టీమ్స్ వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ ప్రేమ విందు కార్యక్రమంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ.. క్రిస్మస్ ప్రేమ విందు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఇంత పెద్ద ఎత్తున ప్రతి సంవత్సరం క్రిస్మస్ ప్రేమవిందు లెజెండ్స్ టీం నిర్వహించడం సంతోషకరమని.. వారికి ధన్యవాదాలు తెలిపారు. కాగా వచ్చిన ప్రజాప్రతినిధులకు లెజెండ్స్ టీం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పీటర్ రాజు, పలు పార్టీల శ్రేణులు నరోత్తం, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పాండు రంగారెడ్డి, సామేల్, మల్గి మారుతి యాదవ్, నిరంజన్ రెడ్డి, ప్రవీణ్, రవి కుమార్ తదితరులున్నారు.

ప్రజా సమస్యల పై పోరాడేది ఎర్రజెండానే



నవతెలంగాణ-కొండాపూర్

ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండానే అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.రాజయ్య అన్నారు. మండలంలోని ఎదురుగూడెంలో ఇంటింటికి సీపీఐ(ఎం) విరాళాల సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలక పార్టీలు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలు.. గద్దెనెక్కినాక మర్చిపోతున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ అంబానీ, అదాని లాంటి కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నద న్నారు. ప్రభుత్వంపై వస్తున్న సంతృప్తిని సైడ్ చేయడం కోసం మతోన్మాద ఎజెండాను అమలు చేస్తున్నదని ఆరోపిం చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాగా ప్రజా సమస్యల పరిష్కారినికి సీపీఐ(ఎం)ఎర్రజెండా నిరంతరం పోరాడుతున్నదన్నారు. పార్టీ నాయకులు నరసింహ రెడ్డి మాట్లాడుతూ.. పేదల భూములు గుంజుకొని పెద్దలకు అప్పచెబుతున్నారన్నారు. ధరణిలో పేదల అసైన్మెంట్ భూములకు నేటికీ అనేక గ్రామాలలో పట్టా పాస్ పుస్తకాలు రాలేదన్నారు. పేదలకు భూములు పంచింది.. ఇళ్ల స్థలాల కోసం పోరాడింది కమ్యూనిస్టుల ఎర్రజెండానే అన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నది సీపీఐ(ఎం) మాత్రమే అన్నారు. అలాంటి ఎర్రజెండాకు అండగా.. రాష్ట్ర మహాసభల్లో పెద్ద పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుల బాబురావు, శాఖ పార్టీ సభ్యులు వెంకటరెడ్డి, రఘుపతి, సంజీవులు, ప్రభాకర్, మరియమ్మ, అర్జున్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌రంగ ప్రయివేటీకరణ ఆపాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యుత్‌రంగ ప్రయివేటీకరణను కేంద్ర మోడీ ప్రభుత్వం వెంటనే ఆపాలని.. అలాగే చండీగఢ్ విద్యుత్ కార్మికులపై ఎస్మాని ఎత్తివేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు డిమాండ్ చేశారు. విద్యుత్‌రంగ ప్రైవేటీకరణకు నిరసనగా ఉత్తరప్రదేశ్, చండీగఢ్ రాష్ట్రాల్లో పోరాటాలు చేస్తున్న విద్యుత్ కార్మికులకు మద్దతు తెలుపుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి ఎలక్ట్రిసిటీ ఆఫీస్ ముందు సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి ఏర్పడిన మోడీ ప్రభుత్వం గతంలో కన్నా మరింత దూకుడుగా ప్రజావ్యతిరేక, వినాశకార విధానాలను అవలంభిస్తున్నదన్నారు. విద్యుత్ రంగంపై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దాడే అందుకు ప్రబల తార్కాణమన్నారు. ఈ కాలంలోనే చండీగఢ్, ఉత్తర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో డిస్కమ్‌లను ప్రయివేటీకరించే ప్రయత్నాలు మొదలుపెట్టిందని విమర్శించారు. దాదాపు అన్ని రాష్ట్రాల్లో స్మార్ట్ మీటర్లు నెల కొల్పడం ద్వారా దొడ్డిదారిన ప్రైవేటుకరించే ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. విద్యుత్ రంగాన్ని తన అనయులైన ఆదాని, అంబానీలకు అప్పజెప్పే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. లాభాల్లో ఉన్న విద్యుత్‌రంగాన్ని ప్రైవేటుపరం చేయొద్దని చండీగఢ్, ఉత్తరప్రదేశ్లో విద్యుత్ కార్మికులు ఇంజనీర్లు పోరాటం చేస్తుంటే అక్కడి ప్రభుత్వం వారి మీద ఎస్మా చట్టాన్ని ప్రయోగించిందన్నారు. పోరాటాలకు కార్మిక వర్గం ఎప్పుడూ భయపడలేదన్నారు. వారి పోరాటానికి సీఐటీయూ సంపూర్ణ సంఘీభావం తెలియజేస్తున్నదన్నారు. విద్యుత్‌రంగ ప్రైవేటుకరణ ఆపాలని, చండీగఢ్ విద్యుత్ కార్మికులపై ఎస్మా ఎత్తివేయాలని, విద్యుత్ జనరేషన్, ట్రాన్స్మిషన్, డిస్ట్రిబ్యూషన్ సంస్థలను కార్పొరేట్లకు అప్పగించొద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి నాయకులు రమేష్, యాదయ్య, లక్ష్మణ్, శ్రీనివాస్, అల్రాజ్, దత్తు, వినీత్, రాములు పెద్దలు పాల్గొన్నారు.

చిట్టిబాబు ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు నూతనంగా తయారుచేసిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు. మంగళవారం సాయంత్రం సంగారెడ్డిలోని మంత్రి నివాసంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రజలకు, అందోలు నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. క్యాలెండర్లో మంత్రికి సంబంధించిన ఫోటోలు, పలు అభివృద్ధి పనులకు సంబంధించిన విషయాలు జోడించడం పట్ల ఆయన చిట్టిబాబును అభినందించారు. గత కొన్ని సంవత్సరాలుగా దామోదర్ రాజనర్సింహ పేరుపైన నూతన సంవత్సర క్యాలెండర్ ను రూపొం దిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహకు చిట్టిబాబు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, హనుమాన్లు, రఘు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన గోవర్ధన్‌రెడ్డి



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల ప్రాథమిక పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఓపెన్ టు ఆల్ కబడ్డీ, వాలీబాల్ క్రీడలు నిర్వహించ తలపెట్టిన సందర్భంగా క్రీడా ప్రాంగణాన్ని సీజేఆర్ ట్రస్ట్ చైర్మెన్ గోవర్ధన్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. అక్కడ గల ఏర్పాట్ల గురించి సంగారెడ్డి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ ఏ.కృష్ణతో పాటు సీనియర్ క్రీడాకారులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే వాటి పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. స్వయంగా తాను క్రీడా మైదానంలో ఉంటూ మైదాన ఏర్పాట్లు చేయించారు. పిజిఆర్ ట్రస్ట్ సభ్యులతో మాట్లాడుతూ.. ఇంకా ఏమైనా లోటుపాట్లు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ మొగులయ్య, గడ్డమీది సంజీవ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, చెన్నంశెట్టి సూర్యనారాయణ, మేకల యాదగిరి, జైపాల్ రెడ్డి, నరేందర్, తదితరులున్నారు.

నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు



జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (జనవరి-2025 1వ తేదీ నుంచి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడద న్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

నాగిరెడ్డిపల్లిలో ప్రభుత్వ భూమి ఆక్రమణ

- ఆర్డీఓ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా..
- వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-జహీరాబాద్

కోహిర్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో 70 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇతర ప్రాంతాలకు చెందిన వారు అక్రమంగా ఆక్రమించారని ఆరోపిస్తూ ఆర్డీఓ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేపట్టారు. అనతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. రాంచందర్ మాట్లాడుతూ.. నాగిరెడ్డిపల్లి గ్రామంలో 70 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి సాగు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని 2017 నుంచి పోరాడుతున్నా రెవెన్యూ యంత్రాంగంలో చలనం లేదన్నారు. పేదలకు ఒక న్యాయం.. పెద్దలకు ఒక న్యాయంగా రెవెన్యూ యంత్రంగం పని చేస్తున్నదని ఆరోపించారు. ఈ విషయమై హైకోర్టును ఆశ్రయించగా.. 2 నెలలో పేదలకు న్యాయం చేయాలని ఆదేశాలిచ్చిందన్నారు. ఆదేశాలు వచ్చి 9 నెలలు గడిచినా.. ఆక్రమించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. వెంటనే చర్యలు తీసుకోని న్యాయం చేయాలన్నారు. లేనియెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జంజూరు నర్సిములు, లక్ష్మిన్, సరిత, సబితా, సబిత, భూమి లేని కూలీలు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ





నవతెలంగాణ-కొండాపూర్

నిజాలు నిర్భయంగా రాస్తూ.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య 'నవతెలంగాణ' దిన పత్రికను వారధిగా నిలుస్తున్నదని కొండాపూర్ సీఐ డి.వెంకటేష్ అన్నారు. నవతెలంగాణ-2025 నూతన సంవత్సర్ క్యాలెండర్‌ను ఎస్సై హరిశంకర్ గౌడ్, వ్యవసాయ అధికారి ప్రేమ్ రాజ్, నవతెలంగాణ రిపోర్టర్ అనిల్ కుమార్‌తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నూతసంవత్సరంలో నవతెలంగాణ పత్రిక మంచిగా నడవాలని, నేటి పోటీ ప్రపంచంలో మిగతా పత్రికలకు దీటుగా ముందుకు సాగాలన్నారు. ప్రజలకు ఉన్న కష్టాలను, నిజాలను పత్రికల ద్వారా చెప్పాలన్నారు. వాస్తవాలను, ప్రజా సమస్యలను వెలికితీసేందుకు నవతెలంగాణ చేస్తున్న కృషి గొప్పదన్నారు. అనంతరం నాయకులకు, అధికారులకు, ప్రజలకు, పత్రిక విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.రాజు, యాదగిరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు, ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి



నవతెలంగాణ-జోగిపేట

ఎరువుల విక్రయ కేంద్రాల్లో రైతులకు విత్తనాలు, ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ సూచించారు. జోగిపేటలో ఎరువుల విక్రయ కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రబీ సీజన్లో రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచుతామన్నారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వడగళ్ల వానల నుంచి అంతరాయం కలగకుండా ఉండాలంటే ముందుగానే నాట్లు వేసినట్లయితే వరి పంట ముందుగానే కోతకు వచ్చి వడగళ్ల నుంచి పంటను కాపాడుకోవచ్చని సూచించారు. పంట మార్పిడి కూడా చేయడం వలన ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. వరి నారును చలి నుంచి కాపాడుకోవడానికి రాత్రి వేళల్లో నీరు నిండుగా ఉంచి తెల్లవారు జామున తీసివేసి కొత్త నీరు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ మండల వ్యవసాయ అధికారి శ్రీహరి, మండల ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి



నవతెలంగాణ-జోగిపేట

ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని అందోల్ తహసీల్దార్ విష్ణు సాగర్ సూచించారు. జిల్లా మహి ళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం 'భేటీ బచావో భేటీ పడవో' కార్యక్రమంలో భాగంగా ఆందోల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలు విద్యతోనే అభి వృద్ధి సాధిస్తార న్నారు. చదువుతోపాటు అన్ని విషయాలు తెలుసుకుని జీవితంలో ఎదుగుతాం న్నారు. సోషల్ మీడి యా ప్రభావం వలన చెడుకు ఎక్కువ అలవాటు పడుతు న్నారని, ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. చట్టాలు, శిక్షలు, గుడ్‌టచ్ బ్యాడ్ టచ్, హెల్ప్ లైన్ నంబర్స్, సైబర్ క్రైమ్ వాటి నుంచి వస్తున్న సమ స్యలు, బాల్యవివాహాలు వాటి నిర్మూలన,లింగ సమానత్వం, చెడు అలవాట్లు వాటి వలన కలిగే దుష్పరిణామాలు, మాద కద్రవ్యాల నిర్మూలన, ఆరోగ్యం, విద్య, భద్రత వంటి తదితర అంశాలను అధికారులు విద్యార్థులకు వివరి ంచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, జిల్లా మహిళా సాది కారిత కేంద్రం సమన్వయ కర్త పల్లవి, ప్రిన్సిపాల్ లింగారెడ్డి, ఏఎస్ఐ అంజయ్య, ఐసీడీఎస్ సూపర్వైజర్, చైల్డ్‌లైన్ స్టాఫ్, షి టీం సభ్యులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రారంభమైన సిద్ది వినాయక ఆలయ ఉత్సవాలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

రేజింతల్ సిద్ధి వినాయక ఆలయ జాతర ఉత్సవాలు మొదటి రోజైన మంగళవారం ఘనంగా ప్రారంబమయ్యాయి. దీ్వప ప్రజ్వలన, ధ్వజ రోహనం, స్వస్తి పుణ్య హవచనం, అభిషేకం లక్ష పుష్పార్చన, సిద్ధి వినాయకుడి జయంతి అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. నాలుగు రోజులపాటు జాతర ఉత్సవాలు కొనసాగనున్నాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు రేజింతల్ అశోక్ సెట్, ప్రధాన కార్యదర్శి అల్లాడి నరసింహులు విజ్ఞప్తి చేశారు.

సాంఘీక ప్రతిభా పోటీల్లో జిల్లా స్థాయి విజేతల ఎంపిక



నవతెలంగాణ-మనోహరాబాద్

మనోహరాబాద్ మండల స్థాయిలో స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన సాంఘీక ప్రతిభా పోటీల్లో ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి పదవ తరగతి చదువుతున్న ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం నుండి సాంఘీక ప్రతిభాపోటీల్లో పాల్గొన్నట్టు ఉపాధ్యాయులు తెలిపారు. కాగా మండల స్థాయిలో మంచి ప్రతిభను చాటిన ఆరుగురు విద్యార్థులు తెలంగు మీడియం నుంచి మనోహరాబాద్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన రిషిక ప్రథమ స్థానం, అక్షర ద్వితీయ స్థానం, కాళ్ళకల్ ఉన్నత పాఠశాలకు చెందిన గణేష్ తృతీయ స్థానం ఉండగా, ఇంగ్లీష్ మీడియం నుంచి మనోహరాబాద్ పాఠశాలకు చెందిన బాలాశ్రీ ప్రథమ స్థానం, కూచారం పాఠశాలకు చెందిన హర్షిత ద్వితీయ స్థానం, మనోహరాబాద్ పాఠశాలకు చెందిన అక్షిత తృతీయ స్థానంలో ప్రతిభను చాటినట్టు తెలిపారు. ఆరుగురు విద్యార్థులు జనవరి 4న మెదక్‌లో జిల్లా స్థాయిలో జరిగే సాంఘీక ప్రతిభా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృపాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, స్వరూపారాణి, రాధాకృష్ణ, అజీమొద్దిన్‌లతో పాటు సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించినట్టు ఉపాధ్యాయులు తెలిపారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం

- క్రీడల్లో మంచి ప్రతిభను చాటాలి



నవతెలంగాణ-మనోహరాబాద్

క్రీడాకారులు క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచి ఉన్న స్థానాలకు చేరుకుని గ్రామానికి జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని కాళ్ళకల్ తాజా మాజీ ఇంచార్జ్ సర్పంచ్ ఎస్పీ కాళీదాసన్ పేర్కొన్నారు. కాళ్ళకల్‌కు చెందిన ఫ్రెండ్స్ క్రికెట్ టీంకు స్వంత నిధులతో టీషర్టులను కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్రిడాకారుడు క్రీడల్లో మంచి ప్రతిభను కనబర్చాలని సూచించారు. మండల స్థాలోనే కాకుండా జిల్లా స్థాయిలో పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయికి చేరుకుని మన మండలానికి జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి క్రీడాకారులను తయారు చేయడానికి ఇలాంటి ప్రోత్సాహకాలను అందజేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వీట్స్ వద్దు నోటు బుక్స్ ముద్దు

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ



నవతెలంగాణ -మెదక్

కొత్త సంవత్సరం పురస్కరించుకొని తనను కలిసేవారు పుష్పగుచ్చాలు కాకుండాచ,, నోట్ బుక్కులు, పెన్నులు తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే జిల్లా అధికారులు, మండల అధికారులు, సిబ్బంది , వివిధ సంస్థల ప్రతినిధులు పుష్పగుచ్చాలు, స్వీట్స్, డ్రైఫ్రూట్స్ కాకుండా బుక్స్,పెన్నులు తేవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అలా వచ్చిన బుక్స్, పెన్నులను అవసరం ఉన్న ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడానికి ప్రతి ప్రభుత్వ అధికారి నిజాయితీగా, నిస్వార్థంగా కృషి చేసి ప్రజల మన్ననలు పొంది పారదర్శకమైన ప్రజాపాలనను అందించి ప్రజలకు చేరువ కావాలని సూచించారు.

శబాష్ పల్లి అంగన్వాడీ కేంద్రంలో అకరాభ్యాసం



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని శబాష్ పల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ అనురాధ ఆధ్వర్యంలో మంగళవారం అంగన్వాడీ చిన్నారుల కు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహిం చారు. గర్భిణీలు, బాలింతలకు రక్తహీనతపై పలు సూచనలు అందజేసి, ఇంటి పరిసరాలలో సహజంగా లభించే పండ్లు, ఆకుకూరలు తరచూ తీసుకోవాలన్నారు. బలవర్ధకరమైన ఆహారం తీసుకోవడంతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంతో పాటు తల్లి ద్వారా పాలు తాగే పిల్లలకు మరింత ఆరోగ్యవంతంగా ఎదుగుతారని సూచించారు. అనంతరం చిన్నారుల బరువులు కొలిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అరుణజ్యోతి, పాహిమున్నిసా, మునిగే జ్యోతి, హేమలత, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన ఎకె గంగాధర్ రావు



నవతెలంగాణ-మెదక్

బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఏకే గంగాధర్ రావు తన కుటుంబ సభ్యులతో కలిశారు. సిద్ధిపేట జిల్లా ఎర్రవల్లిలోని కెసిఆర్ ఫాం హౌజ్ లో కలిసి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మర్యాదపూర్వకంగా శాలువాలతో కేసీఆర్‌ను ఘనంగా సన్మానించారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో మెదక్ జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నేతలు మైనం పల్లి రాధాకిషన్ రావు, ఏకే. రమేష్ చందర్ రావు, ఆస్ట్రేలియా ఇండియా ట్రేడ్ అసోసియేషన్ (ఐతా) అడ్వైజర్ ఏకే. సంతోష్ రావు, ఏకే.పూర్ణచందర్ రావు, మైనం పల్లి సురేష్ రావు లు ఉన్నారు.

బగలాముఖీ శక్తిపీఠంలో మహాపూజలు


- అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-శివ్వంపేట

దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రప్రథమంగా నిర్మితమైన, అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి ప్రీతిపాత్రమైన మంగళవారం ఉదయం అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి మహాపూజలతో పాటు రుద్రయామల బగలా అష్టోత్తర నామర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి పసుపుతో అర్చన (హరిద్రార్చన) నిర్వహించారు. అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి, వివిధ రకాల ఫలాలతో నైవేద్యం సమర్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. బగలాముఖీ అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు హాజరైన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శక్తిపీఠం ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ కమలేష్ పండిత్, ట్రస్ట్ అధికార సభ్యులు సూర్యకుమార్ గౌడ్, కొడకంచి సుదర్శన్ గౌడ్, డీలర్ గణేష్, ఉప్పల ప్రకాష్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, రాజీపేట కిషన్, పాల్గొన్నారు.

రాజ్యాంగం అందరికీ సమాన హక్కును కల్పించింది



నవతెలంగాణ-నార్సింగి

కుల వివక్ష, అంటరానితనం అమానుషం, చట్ట రీత్యా నేరమని స్థానిక తహశీల్దార్ షేక్ కరీం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శంకాపూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం జరుపుతామని, ఇందులో ప్రజలకు రాజ్యాంగంలో వారికి కల్పించిన హక్కులపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. మనుష్యులు అందరూ సమానమని, కుల వివక్ష సరి కాదని, భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కును కల్పించిందన్నారు. మనుషులలో దేవుడు తేడా సృష్టించనప్పుడు మానవుడు తేడా చూపడం తగదన్నారు. ఒకప్పుడు కుల వివక్ష విర్రవీగేదని, అంటరానితనం వల్ల బడుగు వర్గాల బ్రతుకులు దుర్భరమయ్యేవని, భారత రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అంతటి వారికి కూడా వివక్ష తప్పలేదన్నారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయని, ప్రజలు చైతన్యవంతులు అయ్యారని, ఇది శుభ పరిణామమన్నారు. ప్రతీ ఒక్కరూ తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్థానిక ఏఎస్ఐ శంకర్ మాట్లాడుతూ కుల వివక్ష చట్ట రీత్యా నేరమని, వివక్ష చూపిన వారిపై చట్టపరమైన అట్రాసిటీ కేసులను నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, గ్రామ పంచాయితీ కార్యదర్శి మౌనిక, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కల్వకుంట సర్పంచ్ సీటు ఎవరిని వరించునో ?

- మాజీ ఎంపీటీసీ చింతల స్వామి సర్పంచి బరిలో ఉంటున్నట్లు విశ్వసనీయ సమాచారం
- ఇప్పటికీ గ్రామంలో నిరుపేదలకు,పేదలకు ఆర్థిక సహకారాలు





నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను జనవరి లేదా ఫిబ్రవరిలో నిర్వహించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని మండలంలో పలువురు చర్చించుకుంటు న్నారు. మండల పరిధిలోని కల్వకుంట గ్రామ సర్పంచి సీటును ఎవరిని వరించునోనని పలువురు ఉత్కంఠంతో ఎదురుచూస్తున్నారు. మండలంలో ఇదే పెద్ద గ్రామపంచా యతీ. జనాభా మొత్తం 3800, పురుష ఓటర్లు 1226 , స్త్రీలు 1377, మొత్తం ఓటర్లు 2603, కల్వకుంట గ్రామం లో ఈసారి వచ్చే సర్పంచ్ ఎన్నికలలో అనేక మంది పోటీ చేయడం జరుగుతుందని గ్రామస్తులు పలువురు పేర్కొన్నారు. కల్వకుంట గ్రామపంచాయతీ జనరల్‌గా ఏర్పడినట్లయితే అనేకమంది ఆశావాహులు పోటీలో కొనసాగుతారని గ్రామస్తులు తెలుపుతున్నారు. గత సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసి పరాజయం పొందిన అందే కొండల్ రెడ్డి ఈ సారి తప్పకుండా గెలుస్తారనే ధీమాతో ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ నుంచి తనకే టికెట్ ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సహకారంతో గ్రామంలో అనేక సీసీ రోడ్లు పనులు రూ.1.50 కోట్లతో సీసీ రోడ్లు వేయించామని కొండల్ రెడ్డి తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, సిద్దిపేట ఎక్స్ రోడ్డు నుంచి నార్లాపూర్ శివారు వరకు డబుల్ రోడ్డు వేయించామన్నారు. ఈ సారి తనను గెలిపించినట్లయితే ఇంకా అభివృద్ధి చేస్తానన్నారు. మాజీ ఎంపీటీసీ చింతల స్వామి గతంలో ఎంపీటీసీగా పనిచేయడం జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు. కల్వకుంట సర్పంచి బీసీ రిజర్వేషన్ అయిన, ఓపెన్ కేటగిరి అయినా చింతల స్వామి తప్పకుండా సర్పంచి బరిలో నిలుస్తాడని పలువురు వాపోతున్నారు. ఇప్పటికే గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ మృతి చెందిన కుటుంబాలకు రూ.5000ల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తూ, మృతుల దశదినకర్మ కాండలను దహన సంస్కారాలు దగ్గరుంచి జరిపిస్తున్నాడని కల్వకుంట ప్రజలు పలువురు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అనేక మంది పోటీలో ఉండవచ్చని తెలిపారు. మాజీ సర్పంచ్ కృష్ణవేణి మధుసూదన్ రెడ్డి కూడా బరిలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. కల్వకుంట గ్రామం తన హయంలోనే అభి వృద్ధి జరిగిందని మరొక్కసారి అవకాశం కల్పించినట్లయితే ఇంకా అభివృద్ధి చేస్తానన్నారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో కల్వకుంటను మహేందర్ రెడ్డి అభివృద్ధి చేస్తాడని గ్రామస్తులు కొందరు తెలిపారు. మోహన్ రెడ్డి కూడా సర్పంచ్ రేసులో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. కల్వకుంట గ్రామంలో రిజర్వేషన్ ఎవరిని వస్తుందోనని ఇప్పుడే ఏం చెప్పలేమని గ్రామస్తులు కొందరు వాపోయారు. ఏది ఏమైనప్పటికీ కల్వకుంట సర్పంచి సీటు ఎవరిని వరిస్తుందోనని ఉత్కంఠంతో గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు.

విద్యుత్ ప్రైవేటీకరణను ఆపండి





- కార్మికుల ఉద్యోగాలకు భద్రతనివ్వండి
- టీజీయూఈఈయూ (సీఐటీయూ) నాయకులు

నవతెలంగాణ-మెదక్‌టౌన్/తూప్రాన్/మనోహరాబాద్

విద్యుత్ ప్రైవేట్ కరణ ఆపివేయాలని టీజీయుఈఈయు నాయకులు డిమాండ్ చేశారు. చండీగఢ్, ఉత్తర ప్రదేశ్‌లో విద్యుత్ రంగాన్ని ప్రవేటీకరించడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యుత్ రంగ కార్మికులు విరోచితమైన పోరాటం చేస్తున్నారని, వారికి మద్దతుగా టీజీయూఈఈయూ-సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మెదక్, తూప్రాన్‌లలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీయూఈయూ (సీఐటీయూ) యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, టీజీయూఈఈయూ (సీఐటీయూ) యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం నర్సింలు, గూడాల రవీంద్ర ప్రసాద్‌లు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి ఏర్పడిన మోడీ ప్రభుత్వం గతంలో కన్నా మరింత దూకుడుగా చండీగఢ్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రలలో డిస్కంలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు మొదలు పెట్టిందన్నారు. దాదాపు అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్లు నెలకొల్పడం ద్వారా దొడ్డిదారిన ప్రైవేటీకరించే ప్రయత్నాలు ఉపందుకున్నాయన్నారు. పవర్ గ్రిడ్ సబ్‌స్టేషన్లను గంపగుత్తగా ఔట్‌సోర్సింగ్ చేయమని ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. 2003 విద్యుత్ చట్టానికి బలవంతంగా మార్పులు చేయడానికి ప్రయత్నించినప్పుడు కూడా చండీగఢ్ విద్యుత్ రంగ కార్మికులు సమరశీలంగా పోరాడారన్నారు. చండీగఢ్ విద్యుత్ రంగం 2019-20లో రూ.365 కోట్లు, 2020-21లో రూ.225 కోట్లు, 2021-22లో రూ.261 కోట్ల లాభాలు సంపాదించిన ప్రభుత్వ రంగ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. అన్ని విధాలా అత్యుత్తమ సామర్థ్యం కలిగిన చండీగఢ్ విద్యుత్ సంస్థను కారు చౌకగా రూ.174 కోట్లకు వేలం పాట పెట్టారన్నారు. సమ్మె చేస్తున్న విద్యుత్ కార్మికుల పోరాటాన్ని నిరుగార్చడానికి అధికార యంత్రాంగం పొరుగున ఉన్న పంజాబ్, హర్యానా హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుశిక్షితులైన కార్మికులను ప్రత్యామ్నాయంగా పంపమని కోరిందన్నారు. ఈ మూడు రాష్ట్రాల్లోని విద్యుత్ కార్మిక సంఘాలు చండీగఢ్ విద్యుత్ కార్మికుల పోరాటం విచ్చినం చేయడానికి తమ రాష్ట్ర కార్మికులను బలవంతంగా పంపడానికి ప్రయత్నిస్తే తాము కూడా సమ్మె లోకి వెళ్తామని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించి కార్మిక వర్గ ఐక్యతను చాటాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం దక్షిణ హైదరాబాద్ సర్కిల్ విద్యుత్ పంపిణీ సేవలను అదాని గ్రూప్ నకు కట్టబెట్టడానికి చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉద్యోగులు కార్మికులు ఆందోళనలు చేపట్టారన్నారు. 2000 సం.లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన విద్యుత్ పోరాటం, రామకృష్ణ తదితర బలిదానంతో 24 సంవత్సరాలుగా విద్యుత్ రంగం జోలికి రావడానికి వెనకడుగు వేసిందన్నారు. మళ్లీ కేంద్రంలోని బీజేపీ నాయకత్వంలోని ప్రభుత్వమే రాష్ట్రాలను ఒత్తిడి చేస్తుందన్నారు. విద్యుత్ చట్టం 2003లో మార్పులు చేయడానికి రెండు సంవత్సరాలుగా చేస్తున్న ప్రయత్నాన్ని కార్మికులు, ప్రజలు నిలువరిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే విద్యుత్ రంగ పరిరక్షణ కోసం పోరాడుతున్న కార్మికులు, ఇంజనీర్లకు మద్దతుగా ప్రజలు , కార్మికులు పెద్ద ఎత్తున మద్దతును తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ పీడీసీఎల్ కంపెనీ రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వామి,శ్రీను, హనుమంతు, రాజు, రామకృష్ణ, వెంకటేష్, భాగ్యరాజు, నవనీత, విజయ,శోభ, చంద్రభాను, సురేష్, శ్రీనివాస్, రమేష్, సలీం, బాలకృష్ణ, నరేష్, గౌరికృష్ణ, పృధ్వి, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఒక వరం

- జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్



నవతెలంగాణ-మనోహరాబాద్ : కార్పోరేట్ ఆసుపత్రులలో మెరుగైన చికిత్సలు చేసుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదని జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్ పేర్కొన్నారు. మండలంలోని గౌతోజిగూడ గ్రామానికి చెందిన పరసబోయిన లక్ష్మికి రూ.56 వేలు, పంచమి నవీన్‌కు మంజూరైన రూ.17 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరైనట్టు తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుని లబ్ధిపొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు స్వామి, నాయకులు నర్సింలు, వెంకటేష్, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇమ్మానియేల్ దంపతులకు ఘన సన్మానం



నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా పోలీస్ సూపర్డెంట్ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఇమ్మానియేల్ ఉద్యోగ విరమణ ఉండడంతో ఆయన నివాసముంటున్న మెదక్ పట్టణంలోని జమ్మికుంట వీధిలో ఆయన బంధువులు, తోటి ఉద్యోగస్తులు, శాలువలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఆయన ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బంధువులు, తోటి ఉద్యోగస్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబానికి సాగు భూమి ఇవ్వాలి

- ప్రభుత్వానికి టీఎం ఖాలేక్ డిమాండ్
- లక్ష్మాపూర్ కస్టోడియం భూములన్నీ పేదలకే దక్కాలని డిమాండ్
- జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పేదలందరికీ న్యాయం చేయాలని విజ్ఞప్తి




నవతెలంగాణ-శివ్వంపేట

ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం మూడెకరాల సాగు భూమిని అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి టీఎం ఖాలేఖ్ డిమాండ్ చేశారు. మండలంలోని చిన్నగొట్టిముక్కుల, చాకరిమెట్ల శివారును ఆనుకొని ఉన్న లక్ష్మాపూర్ కస్టోడియం భూములలో మంగళవారం నాలుగు మండలాలకు చెందిన 6 వందల మంది పేదలతో కలిసి చెట్లపొదలను తొలగిస్తూ, అందులో ఎర్ర జెండాలను పాతారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి జిన్నారం మండలం, ప్రస్తుతం గుమ్మడిదల మండలంలోని కొత్తపల్లి మధిర గ్రామమైన లక్ష్మాపూర్‌లో 1 నుంచి 59 సర్వే నెంబర్ వరకు సుమారు ఒక వెయ్యి 74 ఎకరాల భూములు గతంలో పాకిస్తాన్ దేశం వెళ్ళిపోయిన రహీం బక్షి మక్తేదార్ ఖాన్ కుటుంబానికి చెందినవన్నారు. 1954-55 ఖాస్రా పహాణిలో నమోదై ఉన్నాయని, తర్వాత అన్నారం శాంతవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యుల పేర్లు అందులో చేర్చబడ్డాయన్నారు. భూములపై కన్నేసిన నల్గొండ భూస్వాములు 6 వందల ఎకరాల భూమిని ఆక్రమించారని మండిపడ్డారు. లక్ష్మాపూర్ భూముల ఆక్రమణను అప్పటి సీపీఐ ఎమ్మెల్యే దివంగత కామ్రేడ్ విఠల్ రెడ్డి పూర్తిగా వ్యతిరేకించారన్నారు. శివ్వంపేట, నర్సాపూర్, గుమ్మడిదల, వెల్దుర్తి, కౌడిపల్లి మండలాలలో గుంట భూమి లేని ఎంతో మంది పేద కుటుంబాలు ఉన్నాయని, వలస వాదుల నుంచి ప్రభుత్వం మొత్తం భూముని స్వాధీనం చేసుకుని ఒక్కో కుటుంబానికి మూడెకరాలు మాత్రమే ఉంచి మిగులు భూములన్నిటిని పేదలకు పంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లక్ష్మాపూర్ కస్టోడియం భూములపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సాగుచేసే వారికే భూములం దించాలని ఆయన డిమాండ్ చేశారు. పేదల పక్షాన పార్టీ ఎల్లప్పుడు నిలబడి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు స్వామి, అశోక్ చారి, పాపయ్య, కిషన్, షర్పొద్దీన్, చింతల కిషన్, నాగరాజు, శ్రీనివాస్, సత్తయ్య, యాదగౌడ్, శివరాములు, రమేష్, రాజేందర్, పిల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇచ్చేవారు డబ్బులు అడుగరు


- మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

ఉద్యోగాలు ఇచ్చే వారు డబ్బులు అడగబోరని మధ్యవర్తులు డబ్బులు అడిగి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ఆన్లైన్లో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఎక్కడ ఆపద వచ్చినా ప్రజలకు పోలీసులు అండగా ఉంటారని ఆయన గుర్తు చేశారు. వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఆన్లైన్ ద్వారా మోసపోవద్దని, ప్రాణాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మోసం వివరించారు. 798956377 నెంబర్ నుండి పట్టణానికి చెందిన ఒక వ్యక్తి ఫోన్ వచ్చిందన్నారు. అతడు వెంటనే రూ.1450లు పంపించి మోసపోయాడని తెలిపారు. 7989564377 ఫోన్ నెంబర్ నుంచి ఫోన్ చేసి వర్క్ ఫ్రమ్ హెూం పార్ట్‌టైమ్ ఉద్యోగం ఉందని, ప్రతి రివ్యూకు రూ. 50లు వస్తాయని చెప్పాడని తెలిపారు దీంతో మొదట రూ.1450/-లు పంపించాలని కోరగా, ఆ వ్యక్తి రూ.1450లు పంపించిన వెంటనే ఒక లింక్ పంపారు. అనంతరం టెలిగ్రామ్ యాప్ ద్వారా వచ్చిన లింక్ ఆధారంగా మరో రూ.2000/-లు పంపించారన్నారు. వరుసగా వచ్చిన లింక్‌ల ద్వారా అతను మొత్తం రూ. 1,08,800లు పెట్టుబడిగా పెట్టడం జరిగిందన్నారు. లాభంతో పాటు తన పెట్టుబడిని వెనక్కి తీసుకోవాలనుకున్నాడు. అయితే, సైబర్ నేరగాడు మొదట పెట్టుబడి పెట్టిన మొత్తంలో 60% పంపితేనే అతని ఖాతా విడుదల చేయబడుతుందని తెలియజేశాడు, దీంతో ఫిర్యాదుదారుడు సైబర్ నేరానికి గురయ్యానని గమనించి, అతను 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేశాడన్నారు. ఉద్యోగం ఇచ్చే వ్యక్తి మనకు డబ్బులు ఇస్తాడు కానీ మనల్ని డబ్బులు ఎందుకు అడుగుతారని, ఈ విషయాన్ని ప్రజలు గమనించి అత్యాశకు పోకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్.పి. సూచించారు.

గృహ నిర్మాణ శాఖ పీడీగా మాణిక్యం



నవతెలంగాణ-మెదక్

సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో టీజీ రెడ్కో జిల్లా మేనేజర్‌గా పనిచేసి మాణిక్యం పదోన్నతిపై మెదక్ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్‌గా వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అంద జేశారు. ఈ కార్య క్రమంలో ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ డిఈ యాద గిరి, ఏఈ విద్యాసా గర్, వర్క్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది ఉన్నారు.

ముగిసిన సీఎం కప్పు క్రీడా పోటీలు

- యువజన క్రీడల అధికారి నాగరాజు



నవతెలంగాణ-మెదక్

జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు నాల్గవ రోజు మంగళవారం ముగిసాయి. మహిళలకు, పురుషులకు అవుట్డోర్ స్టేడియంలో క్రీడలు నిర్వహించారు. మహిళల విభాగంలో నిజామాబాద్ మొదటి స్థానంలో నిలవగా సిద్ధిపేట జిల్లా రెండో స్థానం సంపాదించింది. హనుమకొండ మూడో స్థానంతో సరిపెట్టుకుంది. మ్యాచు లు ముగిసేసరికి పురుషుల విభాగంలో హైదరాబాద్ మొదటి స్థానం, నిజామాబాద్ రెండవ స్థానం, మెదక్ జిల్లా మూడవ స్థానంలో నిలిచాయి. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, ఏసు ఏ జి టి భరత్ కుమార్, పిఈటిల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు శ్రీనివాసరావు పీడీలు మాధవరెడ్డి, శ్యామ్, రవి, దేవేందర్ రెడ్డి, రవి, రూపేందర్, అల్లి నరేష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ జీవితంలో మంచి పేరు తెచ్చుకోవాలి

- మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజమే అయినా మంచి పేర్లు సంపాదించడం గొప్ప లక్షణమని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. పదవీ విరమణ పొందుతున్న ఏయస్ఐగా మల్లప్ప ఎమ్మానుయల్‌లకు ఎస్పీ ఘనంగా వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1984లో మల్లప్ప పోలీసు శాఖలో పోలీసు కానిస్టేబుల్‌గా నియామకమై 40 సంవత్సరాలు, ఇమ్మానుయాల్ 1989లో పోలీస్ శాఖలో పోలీస్ కానిస్టేబుల్‌గా నియమకమై 35 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వారికి ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ, అధికారుల మన్ననలు పొందారన్నారు. వారి సేవలకు రాష్ట్ర ప్రభుత్వం సేవాపతకంతో సత్కరించింద న్నారు. అదేవిధంగా వారు చాలా క్యాష్ రివార్డ్స్ అందుకు న్నారని, సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచెలుగా పదోన్నతి పొందారన్నారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుంచి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామ న్నారు. రిటైర్మెంట్ అనంతరం భగవంతుడు ఆయురారో గ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నామన్నారు. పోలీ సుల సహాయ, సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్.మహేందర్, ఎస్.బి.సిఐ.సందీప్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీవలియా, సూపరింటెండెంట్ శ్రీమతి. అనురాధ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ లబ్ధిదారులకు మరింత సేవలందించాలి

- సీడీపీఓ హేమభార్గవి

నవతెలంగాణ-శివ్వంపేట

నూతన సంవత్సరంలో అంగన్వాడీ లబ్ధిదారులకు మరింత సేవలందించి, గ్రామాలలో మంచి పేరు తెచ్చుకోవాలని ఐసీడీఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సీడీపీఓ హేమభార్గవి అన్నారు. మంగళవారం శివ్వంపేటలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెక్టార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్య నేర్పడంతో పాటు సృజనాత్మకతను పెంపొందిం చేందుకు మరింత కృషి చేయాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తునే లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. విద్యతో పాటు సంపూర్ణ ఆరోగ్యానికి సేవలందిస్తూ సమయపాలన పాటించాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. అనంతరం 2025 నూతన సంవత్సర వేడుకలను ముందస్తుగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సంతోష, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



ప్రజల పక్షాన నవతెలంగాణ

- మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

పేద బడుగు బలహీన వర్గాల పక్షాన కార్మికులు శ్రామికులు పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తనదైన శైలిలో నవతెలంగాణ దినపత్రిక నిలుస్తుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. మంగళవారం తన నివాసంలో నవతెలంగాణ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీ ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవతెలంగాణ కొత్తతనంతో ముందుకెళు తుందన్నారు. గతంలో ప్రజాశక్తి ఏ విధంగా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిందన్నారు. అదే పంథాలో నేడు నవతెలంగాణ నిరంతరం ప్రజా పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వానికి అధికారులకు నాయకులకు ప్రజలకు మధ్యవర్తిగా పత్రిక అనేక సూచనలు, సలహాలు ఇస్తుందన్నారు. రాబోయే కాలంలో నవతెలంగాణ మరింత ఎదగాలని అదేవిధంగా ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ గజ్వేల్ ప్రాంతీయ ఇన్చార్జి నాయన యాదగిరి గజ్వేల్ రూరల్ విలేకరి చెక్కల రమేష్ గజ్వేల్ ఏడీవీటీ ఇన్చార్జి చెరుకు నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

- సీఐటీయూ గజ్వేల్ మండల నాయకులు వెంకటాచారి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలంలో కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ గజ్వేల్ మండల నాయకులు వెంకటాచారి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. మొదటి తేదీన జీతాలు వేయడం లేదని ఆవేదన చెందారు. గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నాలుగు నెలల నుంచి జీతాలు రావడంలేదన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది అంటే ఈ ప్రభుత్వం కూడా అదే మాదిరిగా నిర్లక్ష్యం చేస్తుందని కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అంతేగాకుండా హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు గుర్తు చేశారు. ప్రమాద బీమాలు లేక కార్మికులు నష్టపోతున్నారని చెప్పారు

జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి జిల్లా ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో జిల్లాలోని ప్రజలందరు సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన చిట్ట చివరి కుటుంబం వరకు చేరేలా అన్ని శాఖల అధికారుల సమిష్టి కృషితో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాలు ఆనందమయం కావాలని ఆకాంక్షించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-కొండపాక

మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన ఎల్తూరి రాజుకు మంజూరు అయిన రూ.6వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును కొండపాక మండలం బీఆర్ఎస్ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను, ఎస్సీ విభాగ అధ్యక్షులు పల్లె బాబు, మైనార్టీ నాయకులు ఎండి ముగ్దుమ్, సీనియర్ నాయకులు మెరుగు నాగరాజు, అంజి ముదిరాజ్, తలారి ప్రేమ్చంద్, మెరుగు శ్రీనివాస్, పంబాల నరసింహులు, ఆత్కూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన దున్నపోతుల పోచవ్వ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కోనాయిపల్లి మాజీ సర్పంచ్ మిట్టపల్లి బుషి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.8వేలు ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దున్నపోతుల రాజు, శ్రీకాంత్, రాజు, గూడెపు కర్ణాకర్, ముష్టం సన్నీ గౌడ్ తదితరులున్నారు

సీఎం కప్పు స్విమ్మింగ్ పోటీల్లో శ్రీవల్లి రెడ్డికి బ్రాంజ్



నవతెలంగాణ-సిద్ధిపేట

హైదరాబాదులో గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్పు- 2024 స్విమ్మింగ్ పోటీల్లో అండర్ 14 విభాగంలో బటర్ఫ్లై 100 మీటర్స్ బాలికల విభాగంలో పట్టణానికి చెందిన సాయి శ్రీవల్లి రెడ్డి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 16 మంది బాల, బాలికల టీం తో పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. శ్రీవల్లి రెడ్డిని వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు అభినందించారు.

నేడు మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి విగ్రహ ఆవిష్కరణ



నవతెలంగాణ-తొగుట

మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి విగ్రహ ఆవిష్కరణ చేయనున్నామని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం నేడు (బుధవారం) బండారు పల్లి మధిర గ్రామం మెట్టు మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చేతుల మీదుగా స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉందని తెలిపారు.

శ్రీ వాగ్దేవి విద్యాసంస్థల 2025-క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-బిడీఏబొల్లారం

శ్రీ వాగ్దేవి పాఠశాలలకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వాగ్దేవి విద్యా సంస్థల కరెస్పాండంట్ అంబవరం ఉదయ్ భాస్కర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయలతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 2025 ఏడాదిలో కొత్త ఆశలు, కొత్త ఆలోచనలతో అందరూ తలపెట్టే ప్రతీ పని విజయవంతం కావాలని ఆకాంక్షిం చారు. ఈ సందర్భంగా శ్రీ వాగ్దేవి పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయలకు, శ్రేయోభిలాషులకు కరస్పాండెంట్ ఉదయ్ భాస్కర్‌రెడ్డి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ర్మాణ పనులను పరిశీలించిన మాజీ ఎంపీపీ



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ నిర్మాణ పనులను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మాజీ ఎంపీపీ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్ మంగళవారం ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనులకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, మాజీ సర్పంచ్ జనార్దన్ గౌడ్, యువ నాయకులు నరేష్, నరేంద్ర గౌడ్, వెంకటేష్ గౌడ్, శంకరయ్య, యాదగిరి, శివ, కృష్ణ, అశోక్, మధు, సాయికుమార్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా వాహనాలు ఇవ్వాలి

- రుణ సదుపాయం కల్పించాలి
- మామిడాలలో సీఐటీయూ జెండా ఆవిష్కరణ
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-ములుగు

నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ వాహనాలు ఇవ్వాలని రుణ సదుపాయం కల్పించాలని, సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ జెండాను మామిడాల గ్రామంలో ఎగరవేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ దేశవ్యాప్తంగా పోరాటం చేసిన ఫలితంగా 1995లో భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర చట్టం వచ్చిందని దాని ద్వారా సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. సిస్ రూపంలో వసూలు చేసిన డబ్బులను నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఖర్చు చేయాల న్నారు. రాష్ట్రంలో రూ.3500 కోట్లను గతంలో ఆర్టీసీ, ఇతర రంగాలకు వినియోగించారని, అలాకా కుండా భవన నిర్మాణ కార్మికులకు మరిన్ని సంక్షేమ పథకాలు పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి రూ.10వేల పింఛన్ ఇవ్వాలన్నారు. కార్మిక శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికు లందరిని ఇన్సూరెన్స్ కట్టించాలని అవగాహన కల్పిం చాలన్నారు. ఇప్పటివరకు నమోదు చేసుకున్న వారికి సంక్షేమ పథకాలు బకాయి పడినవి వెంటనే చెల్లించా లని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ స్థానికంగా ఉపాధి కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్థానిక మేస్త్రీలు, కూలీలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీ యూ నాయకులు, కార్మికులు, తదితరులున్నారు.

అభివృద్ధిలో అదొగతి...క్రైమ్ రేట్‌లో పురోగతి



నవతెలంగాణ-సిద్దిపేట

గత కేసీఆర్ ప్రభుత్వంలో అభివృద్ధిలో బంగారు తెలంగాణగా ఉన్న ఈ రాష్ట్రం, రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నేరాల ఘోరాల తెలంగాణగా మార్చే ప్రయత్నం చేస్తుందని, ఈ ఏడాది పాలన ద్వారా అర్థమవుతుందని మాజీ ఏఎంసీ చైర్మెన్ పాల సాయిరాం అన్నారు. సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో బీఆర్ఎస్ నాయకులు గుండు భూపేష్ తో కలిసి ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆలన, పాలన భద్రత, అభివృద్ధి, సంక్షేమం అనే నినాదాలు ఉండేదని, కానీ ఈ ప్రభుత్వంలో భద్రత కరువైందన్నారు. గత ప్రభుత్వంలో నిఘా నేత్రాలు నేరస్తుల మీద, డెకాయిట్‌ల మీద ఉంటే ఈ ప్రభుత్వంలో ప్రతిపక్షాల మీద, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్న జర్నలిస్టుల మీద పని చేస్తున్నాయన్నారు. ప్రజలకు భరోసా కల్పించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ ఒక్క ఏడాదిలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న ప్రభుత్వం ఏది లేదన్నారు. ఇంత మంచి రికార్డు నెలకొల్పిన సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నట్లు ఆయన ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మొహీజ్, శ్రీకాంత్ గౌడ్, సయ్యద్, అంజనేయులు, బాబ్ జాని, రమేష్ పాల్గొన్నారు.

వేతనాలు కోసం ఉపాధి కూలీల ఎదురుచూపులు

- ఉపాధి హామీ కూలీల గోడు
- డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసి నెలలు గడుస్తున్న కూలీలు వేతనం కోసం పడిగాపులు కాస్తున్నారని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం జాలిగామా గ్రామంలో పనిచేస్తున్న కూలీల బకాయిల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బులు రాక ఉపాధి హామీ పనికి వెళ్లడానికి కూలీలు నిరాకరిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు పెంచిన వేతనం రూ. 300 ఇవ్వకుండా ఎప్పటిలాగా ఇప్పుడు రూ. 100 నుంచి రూ. 150 అది నెలలు గడుస్తున్నా క్రమంలో వస్తున్నాయన్నాడు. జాలిగామ గ్రామంలో గత మూడు ఏండ్ల క్రితం చాకలి లచ్చయ్య, శాతం రాములు గజ్వేల్ నుంచి వస్తుండగా జాలిగాం రింగ్ రోడ్ నుంచి పెద్దరపల్లి వరకు రోడ్డు పక్కన ఉపాధి హామీ పనుల్లో చెట్ల చుట్టూ పిచ్చి మొక్కలు తీసివేసిన బకాయిలు నేటి వరకు విడుదల కాకపోవడం బాధాకరమన్నారు. ఆరు నెలల క్రితం నల్ల చెరువులో దాదాపు 100 మంది పైబడి చేసిన పనికి రూ. 120-130 తప్ప మిగతా పైసలు ఇంకా కొంతమంది కూలీలకు మొత్తానికే రాని పరిస్థితి ఉంద న్నారు. దాదాపు గజ్వేల్ మండలంలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉందని, పెండింగ్‌లో ఉన్న డబ్బులు యధావిధిగా వెంటనే విడుదల చేయించాలన్నారు. ఈ సమస్య పరిష్కరించాలని,లేని ఎడల కూలీల తరపున పోరాటం చేస్తామని మండల స్థాయి అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూలీలు రాజా లింగం గౌడ్, యాదగిరి, నరసమ్మ, లక్ష్మి, యాదవ, బీరవ్వ, పెంటయ్య, లచ్చయ్య బాలయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్షత పాటిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు

- దౌల్తాబాద్ ఆర్ఐ ప్రభాకర్ రావు



నవతెలంగాణ-రాయపోల్

కుల, మత వివక్షత పాటించడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా అలాంటి సంఘటనలకు పాల్పడితే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని దౌల్తాబాద్ ఆర్ఐ ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండలం అప్పాయి పల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్స వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం ప్రభుత్వాలు కల్పిస్తున్న హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడం కోసం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో అందరికీ సమానమైన హక్కులు చట్టాలు కల్పించబడ్డాయి. చట్టం దృష్టిలో అందరూ సమానమేని ఒకరు ఎక్కువ ఒకరు తక్కువని భేదం లేకుండా జీవించాలన్నారు. ప్రజలకు హక్కులు, చట్టాల మీద పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎస్సీ, ఎస్టీలకు వచ్చే నిధుల గురించి తెలియజేస్తూ, వాటిని ఉపయోగించుకొని దళిత కుటుం బాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి ఏవిధంగా ఉపయోగించుకోవాలో వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుగుణ యాదగిరి, తాజా మాజీ ఉప సర్పంచ్ కేశబోయిన ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు సేంద్రియ వ్యవసాయంపై శ్రద్ధ వహించాలి



నవతెలంగాణ-రాయపోల్

రైతులు వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని దేశ్ పాండే ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ దాతరపల్లి భాస్కర్ అన్నారు. మంగళవారం రాయపూర్ మండల కేంద్రంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వాడుతున్న రసాయన, పురుగుమందులు వలన భూమి వాతావరణం కలుషిత కావడం దీనివలన రైతుల ఆరోగ్యం, భూమి ఆరోగ్యం దెబ్బతిని అవకాశం ఉంది. రైతులకు దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరిస్తూ, వర్మి కంపోస్ట్ తయారీ దాని ఉపయోగాలు, బయోచార్ ఉపయోగాలు, అధిక సాంద్రత పత్తి గురించి, కాటన్ టర్మినేషన్ గురించి, మహిళ సాధికారత గురించి అవగాహన కల్పించారు. ఇలాంటి పద్ధతులు రైతులు పాటిస్తే భూసారని పెంచుకొని పంట దిగుబడి పెంచుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీయూ మేనేజర్, ఎఫ్ఎఫ్‌లు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేత



నవతెలంగాణ-సిద్దిపేట

రంగదాంపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు కౌన్సిలర్ తిరుమల్ రెడ్డి చేతుల మీదగా స్పోర్ట్స్ డ్రెస్‌లను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశ్వరి, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు పద్మ, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

రంగధాంపల్లి యుపీఎస్, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మమత హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, 250 మందికి ఉచిత మందులు, అవసరమైన వారికి అద్దాలు అందించినట్లు తిరుమల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మమతా రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు ఫోన్లు చూడడం వల్ల కంటి రెటీనా తగ్గడం జరుగుతుందని, దానికి సంబంధించిన మందులు, అద్దాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది భాస్కర్ గౌడ్, రాజేష్, శ్రీకాంత్, అరుణ్, లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు



నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్ర ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు. ప్రజలందరూ డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకలు స్నేహితులు, కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సవాలతో చేసుకోవాలని, వినోదం విషాదంగా మారకుండా వేడుకలు నిర్వహించుకోవాలని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన నియమ నిబంధనలు పాటించి వేడుకలు జరుపుకోవాలని, మద్యం సేవించి అతివేగంగా జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ, తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించద్దన్నారు. ఈ నూతన సంత్సర వేడుకల్లో భాగంగా తల్లి దండ్రులు పిల్లలతో కలసి కుటుంబ సమేతముగా ఇళ్లలోనే వేడుకలు చేసుకోవాలన్నారు. ప్రజలందరూ నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా చేసుకోవాలని సూచించారు.

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండల ప్రజలు, కుటుంబ సభ్యులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో చేసుకోవాలని రాజగోపాల్ పేట ఎస్సై ఎం.డి. ఆసీఫ్ సూచించారు. నంగునూరు మండలం రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31 పేరిట మండల ప్రజలు ఎవరు కూడా చట్ట విరుద్ధంగా వ్యవహరించకూడదని, తాగి గొడవలు సృష్టించవద్దని హెచ్చరించారు. గ్రామాల్లో డీజేలు పెట్టినా అలాగే ఇతరులకు ఇబ్బందులు కలిగించిన చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేసి చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్,31,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శ్రీ కృష్ణ టీ స్టాల్, స్వాగతం ఉడిపి హొటల్ ప్రోపరేటర్ రామ్ శెట్టి, లక్ష్మణ్ శెట్టి తరపున గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలకు, చుట్టుపక్కల గ్రామ ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామ్ శెట్టి మాట్లాడుతూ మా వద్ద అన్ని రకముల టీలు ఉంటాయి. దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకొని మా హొటల్ వద్దకు వచ్చి టీలను స్వీకరించగలరని కోరుకుంటున్నారు .అందరికీ నాణ్యమైన టీ అందించడమే మా లక్ష్యంగా ఈ హొటల్‌ను స్థాపించామన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట



శ్రీవాణి స్కూల్లో ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. 2024కి వీడుకోలు పలికి, 2025కి ముందస్తుగా ఆహ్వానం పలుకుతూ పాఠశాలలోని విద్యార్థులు 2025 నూతన సంవత్సరం అక్షరాలతో శుభాకాంక్షలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్. సత్యం మాట్లాడుతూ గత సంవత్సరానికి వీడుకోలు పలుకుతూ, నూతన సంవత్సరం మంచి పనులకు శ్రీకారం చుట్టాలని, విద్యార్థులు పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్



గడిచిన 2024 జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ 2025లో అడుగుపెడు తున్న ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థికంగా సామాజికంగా బలోపేతం కావాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మెదక్ ప్రజలు అన్ని రంగాల్లో నూతన సం వత్సరంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షన్స్ ఉన్నట్టు ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం సంక్షేమ పథకా లు అమలు చేసి ఆర్థిక, సామాజిక పరంగా కృషి చేయాలని కోరారు.

ఆకుపచ్చ వనంలో గజ్వేల్ మార్కెట్

- రైతులకు అన్ని సౌకర్యాలు




నవతెలంగాణ-గజ్వేల్

ఆకుపచ్చ వనంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్లో క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. నిండుగా చెట్లు ఉండడంతో రైతులకు నీడతో సేదా తీర్చుకుంటున్నారు. మార్కెట్ లో ఎక్కడ చూసినా ఆకుపచ్చగా హరితహారంగా కనిపిస్తుంది. దశాబ్దాల క్రితం నాటిన మొక్కలు ఇప్పుడు వేపుగా పెరిగి హరిత వనముగా దర్శనమి స్తున్నాయి. రైతులు పత్తి మొక్కజొన్న, ఇతర పంటలను వ్యవసాయ మార్కెట్లల్లో అమ్ముకునేం దకు వీలుగా సదుపాయాలు కల్పించి, మద్దతు ధరను కల్పిస్తున్నది. మార్కెట్ ఏర్పడింది నుంచి ఏర్పడుతున్న ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ అద్భుతంగా అభివృద్ధి జరిగింది. రూ.6 కోట్లతో స్వాగత తోరణం అద్భుత టెక్నాలజీతో ఇన్ టెక్నాలజీతో భారీ షెడ్ల నిర్మాణం, సీసీరోడ్లు, రైతుల కోసం విశ్రాంతి భవనం, భోజనశాల, రైతు, కాడెడ్ల ప్రతిమలను ఏర్పాటు చేశారు. రైతుల కోసం తాగునీటి, ఆవరణలోని ఖాళీ ప్రదేశంలో హరిత విప్లవానికి నాంది పలికింది. ఆకుపచ్చ వాతావరణం కన్పిస్తున్నది. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ను 2014 తర్వాత అభివృద్ధి చేసుకోడ దంతో రైతులకు సకల సదుపాయాలు అందుబాటులోకి వచ్చింది. కూరగాయలు అమ్ముకునేందుకు భారీ షెడ్, మొక్కజొన్న కంకులు అమ్ముకునే వారికి ప్రత్యేకంగా మరో షెడ్యూల్ వాహనదారులకు పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేశారు. మార్కెట్లో సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా షెడ్లు ఆకర్షంగా నిలిచాయి.



రైతులకు సకల సౌకర్యాలు



గజ్వేల్ వ్యవసాయ మార్కెట్లో రైతులకు సకల సౌకర్యాలు ఉన్నాయి. ధాన్యం, పత్తి ఇతర పంటలను విక్రయించేందుకు వచ్చే రైతులకు గోడౌన్లు, రైతుల విశ్రాంతి గదులు ఉన్నాయి. రాత్రి వేళలో రైతులు దాన్యం ఆరబోసుకొని ఉండే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మార్కెట్ చుట్టూ ఆకుపచ్చగా ఉండడం మార్కెట్లో అలంకరణంగా మారింది.

-కార్యదర్శి జాన్ వెస్లీ

కొత్త కదలిక

నవతెలంగాణ-సిద్దిపేట

పంచచామర:

గతంబులందు సాగినట్టి కన్నుమిన్ను కాంతులై
జతైన నిన్న నేడు రేపు సాగుటైన నూతనమ్
లతా ప్రపంచమందునల్లి లక్ష్యమెంచ పుష్పముల్
సుతించ వత్సరంబు కొత్త శోభలొందుచుండగన్

కందం:

కొత్తదనంబున కదలిక
విత్తనమందుగ సాగి విద్వత్ కృతులై
పుత్తడి చిగురింతలైన
నూతన సంవత్సరంబు నుదుటై కదులున్

-ఉండ్రాళ్ళ రాజేశం
-సిద్దిపేట
-9966946084



రెగ్యులర్‌గా హాజరైన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

నవతెలంగాణ-నంగునూరు



ఏడాది కాలంలో రెగ్యులర్‌గా విధులకు హాజరైన ఉపాధ్యాయురాలుకు ఘనంగా సన్మానించారు. మంగళవారం నంగునూరు మండలం జేపీ తాండా ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రం అధ్యక్షతన ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న శోభారాణి జనవరి 1 2024 నుంచి డిసెంబర్ 31 2024 వరకు ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పాఠశాలకు హాజరయ్యారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య ఇంగ్లీషులో బోధించారు. తనకున్న ప్రభుత్వ సెలవులను కూడా తీసుకోకుండా ప్రతిరోజు స్కూలుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్, గ్రామస్తులు, తల్లిదండ్రులు, మహిళలు, పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ

నవతెలంగాణ-సిద్ధిపేట



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులకు చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు. ఏం చదువుతున్నారు, అధ్యాపకులు సరిగా పాటలు చెబుతున్నారా అని వారిని ప్రశ్నించారు. అనంతరం కళాశాల రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

జంక్ ఫుడ్స్ వద్దు.. నాచురల్ ఫుడ్స్ మేలు

-ఎస్ఐ గంగరాజు



నవతెలంగాణ -దుబ్బాక

శరీర దృఢత్వం, దృష్టిలోప నివారణ, మానసిక ఉత్తేజం కోసం జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలని, నాచురల్‌గా పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలతో వండిన ఆహార పదార్థాలనే తీసుకోవాలని ఎస్ఐ వీ.గంగరాజు సూచించారు. మంగళవారం దుబ్బాక పట్టణంలోని ది మాస్టర్ మైండ్ స్కూల్లో నిర్వహించిన 'ఫుడ్ ఫెస్టివల్'కు ఆ స్కూల్ డైరెక్టర్ వై.వీ.రావుతో కలిసి ఎస్ఐ గంగరాజు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన పలు రకాల వంటకాలను పరిశీలించి మాట్లాడారు. ప్రాసెస్డ్ ఫుడ్, జంక్ ఫుడ్ తీసుకోవడం ద్వారా సరైన పోషకాలు అందకుండా అనారోగ్యం బారిన పడతామని, వీటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ మానస, పాఠశాల హెచ్ఎం హరిబాబు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ప్రజా నాయకుడు అని మార్కెట్ డైరెక్టర్ అక్కారం యాదగిరి అన్నారు. ముందస్తు జన్మదిన వేడుకలో భాగంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ 2009లో ఎమ్మెల్యేగా ఎన్నికైన నర్సారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన గుర్తు చేశారు. జనవరి 1న చేసుకుంటున్న జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. గజ్వేల్ మండలం నుంచి పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. గజ్వేల్ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ పథకాలపై సర్వే చేస్తున్న వారికి సన్మానం

నవతెలంగాణ-సిద్ధిపేట



ఇంటింటికి వెళ్లి, ఇంటి రుణాల కొరకు, ఇంటి స్థలాల కొరకు లబ్దిదారులతో నేరుగా కలసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వారందరికీ తెలియజేస్తున్న వారిని సన్మానించినట్లు 28వ వార్డు మాజీ వార్డ్ కౌన్సిలర్ రుక్సార్ వహీద్ ఖాన్ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇంచార్జి పూజలు హరికృష్ణ ఆదేశాల మేరకు స్థానిక 28వార్డులో సర్వే చేస్తున్న వార్డ్ ఆఫీసర్, బీఎల్ఓ, మహిళా ఇందిరమ్మ సభ్యులను సన్మానించినట్లు తెలిపారు.

సర్ సీ.వీ రామన్ విద్యార్థుల వినూత్న ప్రదర్శన



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సర్ సి.వి.రామన్ హైస్కూల్ విద్యార్థులు 2024 ఆంగ్ల సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన ఆంగ్ల సంవత్సరం 2025కు ఆహ్వానం పలకడంలో వినూత్న ప్రదర్శన చేశారు. విద్యార్థులందరు 2025 లాగా కూర్చోని, బురదలో నుంచి తామర పుష్పం ఏ విధంగా వికసిస్తుందో 2025 సంవత్సరాన్ని అందరి జీవితాలు వికసించాలనే విధంగా విద్యార్థులు తామర పుష్పంలాగా ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన కళను అందరు మెచ్చుకొన్నారు. ఈ విధంగా ప్రదర్శించిన విద్యార్థులందరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణ రెడ్డి అభినందించారు. క్రొత్త సంవత్సరం అందరి జీవితాలలో నూతనకాంతులు వెదజల్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోషకులు, ఉపాధ్యాయులు, విద్యార్థి బృందం పాల్గోన్నారు.

మహా పడి పూజ



నవతెలంగాణ-మర్కుక్

మహపడిపూజ కార్యక్రమాన్ని హరిహర పుత్ర అయ్యప్పస్వామి విగ్రహం తాజా మాజీ సర్పంచ్ తీర్మాలన్న గారిచే అయ్యప్ప స్వాములతో ఊరేగింపుగా కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, నాయకులు షాదుల్లా, వెంకటేష్ ,తదితరులున్నారు.

అపోలో కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ వేముల గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందంతో కలసి విద్యార్థులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకొని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు గడిచిన సంవత్సరంలో జరిగిన లోటుపాట్లను సరిదిద్దుకుంటూ వచ్చే నూతన సంవత్సరంలోకి అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృదం వేముల సమత, ప్రసాద్, మనుష, సుజాత, ఆధ్యాపకేతర బృదం అరుణతో పాటు తదితరులున్నారు.

అన్యాయం చేసిన అధికారి కొండల్ రెడ్డి

- పరిహారం ఇస్తామని రికార్డులే మార్చిన వైనం
- నిరుపేద సంపత్‌కు బతుకుదెరువేది..?
- రెవెన్యూ అంటే లంచాలేనా.?
- 491/8 సర్వే నెంబర్ లోని భూ పరిహారం ఎవరు తిన్నారు..?
- న్యాయం చేయాలంటూ కలెక్టర్‌కు వేడుకున్న సంపత్

హుస్నాబాద్ అంటేనే మెట్ట ప్రాంతం. దీన్ని పచ్చని పంటలతో సస్యశ్యామలం చేయాలని అప్పటి రాజశేఖర్ రెడ్డి గౌరవెల్లి ప్రాజెక్టుకు పునాది వేశారు. ఆ తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టు పరిధిని పెంచి లక్షాలాధి ఎకరాలకు నీరందించి ఈ ప్రాంతాన్ని పచ్చని భాండాగారం చేయాలనుకున్నారు. వందల ఎకరాలను ప్రాజెక్టు కోసం తీసుకొని, ప్రభుత్వం తరపున పరిహారం అందించారు. దీంతో నిర్వాసిత రైతులు కూడా సహకారం అందించి, మా భూములు త్యాగం చేస్తే మాలాంటి లక్షలాదిమంది రైతులకు నీరు అందుతుందని భావించి సర్కార్ ఇచ్చిన పరిహారాన్ని తీసుకున్నారు. అయితే ఈ భూమి సర్వే చేసే సమయంలో కొంతమంది అధికారులు పేద నిర్వాసిత రైతులను మోసం చేసి ఒకరి భూమిని మరొకరి పేరిట చేయించి రూ.లక్షలు మాయం చేశారు. అలా అధికారుల చేతిలో మోసపోయిన నిర్వాసిత రైతుల్లో నందారపు వెంకటయ్య కొడుకు సంపత్ ఒకరు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామానికి చెందిన నందారపు వెంకటయ్య తండ్రి వీరయ్య పేరిట సర్వే నెంబర్ 491/8 ఖాతా నెంబర్ 461లో 1-10 ఎకరాల భూమి ఉండేది. దీన్ని సాగు చేసుకుంటూ వెంకటయ్య కనకవ్వ దంపతులు కుటుంబాన్ని పోషించేవారు. అయితే ఇట్టి భూమి ప్రాజెక్టులో పోతుందని తెలియడంతో, బాధతో వారి ఆరోగ్యం క్షీణించి ఇద్దరు మరణించారు. దీంతో వీరి కుమారుడైన నందారపు సంపత్ ఇట్టి భూమి పరిహారం కోసం అధికారుల దగ్గరికి వెళితే సర్వే చేశారు. అంతేకాకుండా సంపత్ పేరిట ఎంజాయ్మెంట్ సర్వేలో రాసి డబ్బులు వస్తాయని చెప్పి సంతకాలు కూడా తీసుకున్నారు. ఆ తర్వాత కొన్నాళ్లకు అట్టి భూమి పరిహారాన్ని సంపత్ కు కాకుండా ఇంకెవరికో అధికారులు అందించారని సమాచారం. దీనిపై ఐదు ఏండ్లుగా సంపత్ ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరిగిన ఇప్పుడు వస్తాయ్, అప్పుడు వస్తాయ్ అంటూ మాట దాటేస్తూ వచ్చారు.. చివరికి సంపత్ కు అన్యాయం చేశారు.





నాకు న్యాయం చేయండి సార్



నా పేరు నందారపు సంపత్. మా బాపు పేరు మీద ఎకరం 10 గుంటల భూమి ఉండేది. ఇది గౌరవెల్లి ప్రాజెక్టులో పోయింది. గౌరవెల్లికి డ్యాం వస్తుందని భయంతో, మా తల్లిదండ్రులు ఇద్దరు చనిపోయారు. ఆ తర్వాత ఈ భూమిని సర్వే చేసే సమయంలో అధికారులు నన్ను మోకా మీదికి పిలిపించి హద్దులు చూపించమంటే చూపించాను. ఆ తర్వాత ఎంజాయ్మెంట్ సర్వేలో నా పేరు నమోదు చేశారు. కొన్ని రోజులకు ఆర్డిఓ ఆఫీస్‌కు పిలిపించుకొని సంతకాలు కూడా తీసుకున్నారు. ఇక నీకు పరిహారం వస్తుందని చెప్పారు. అలా నెలలు గడిచిన పరిహారం రాలేదు. నాతో పాటు సర్వే అయిన వారందరికీ పరిహారం ఇచ్చారు. దీంతో నేను ఎన్నిసార్లు ఎమ్మార్వో, ఆర్డీవో ఆఫీస్‌కు వెళ్లినా ఎవరు పట్టించుకోలేదు. చివరికి అందులో పని చేసే కొండల్ రెడ్డి అనే వ్యక్తి దగ్గరికి వెళ్లి అడిగితే నీకు తప్పక డబ్బులు వస్తాయని చెప్పారు. కానీ ఆయనే నాకు అన్యాయం చేశారు. నా పరిహారం ఇంకెవరికో ఇప్పించారు. నాకు తగిన న్యాయం చేయండి సార్ లేదంటే నాకు చావే దిక్కు.

- నందారపు సంపత్
గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసిత రైతు. (గౌరవెల్లి గ్రామం)

న్యాయం చేస్తాం.. చావు పరిష్కారం కాదు



నిర్వాసితుడు నందారపు సంపత్ కు సంబంధించిన భూమి వివరాలను పరిశీలిస్తాం. నిజంగానే ఆయనకు అన్యాయం జరిగితే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసే తీరుతాం. అన్యాయం జరిగితే కొట్లాడాలి కానీ చావు శరణ్యం కాదు.

-తహశీల్దార్ అనంతరెడ్డి
అక్కన్నపేట మండలం

అదనపు కలెక్టర్‌కు పుష్పాలు ఇచ్చి నిరసన

- సమగ్ర శిక్షా ఉద్యోగులు





నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

తెలంగాణ సమగ్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్ల సాధన కొరకు, కాంట్రాక్టు ఉద్యోగుల రిజర్వేషన్ కొరకు నిరవధిక సమ్మెలో భాగంగా 22వ రోజు సమ్మె కార్యక్రమం చేపెట్టారు. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగనే మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారం వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ ఇచ్చినటువంటి హామీని పరిష్కరించలేదన్నారు. న్యాయమైన డిమాండు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మెకు దిగడం జరిగిందన్నారు. పరిష్కరించని యెడల మా యొక్క సమ్మెను ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. కార్యక్రమం లో కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ జిల్లా షెడ్యూల్ వెనుకబడిన తరగతుల కులాల జిల్లా ఇన్చార్జి అధికారి రామాచారి, జిల్లా అధికారులకు మహిళా ఉద్యోగులు పుష్పాలు ఇస్తూ మా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి తెలియజేయడం కొరకు నిరసన తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జాలిగాం బాలకిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి డ్యాగ నవీన్ కుమార్, రాష్ట్ర నాయకులు సురేందర్, కృష్ణవేణి, కోశాధికారి సోప్పరి కరుణాకర్ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న యువకున్ని పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-చేర్యాల



గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో టాస్కోర్స్, చేర్యాల పోలీసులు యువకున్ని పట్టుకున్న ఘటన చేర్యాల పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. చేర్యాల పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ ఎల్. శ్రీను మాట్లాడుతూ చేర్యాల పట్టణం యాదవ నగర్‌కు చెందిన దూడెం శ్రీధర్ అనే యువకునికి హైదరాబాద్‌లో ఉంటున్న అతని స్నేహితుడు చేర్యాలకు గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు టాస్కోర్స్, స్థానిక పోలీసులకు పక్కా సమాచారం అందడంతో చేర్యాల పట్టణం యాదవ నగర్‌లో నివాసం ఉంటున్న శ్రీధర్ ఇంటిని తనిఖీ చేయగా 490 గ్రాముల గంజాయి లభ్యమైందని, శ్రీధర్‌ను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి గంజాయి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడి పలువురు యువకులకు గంజాయి విక్రయిస్తున్న వారిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలని, ఇలాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి యువకులు వారి జీవితాలు నాశనం చేసుకోకూడదని తెలిపారు.

దుబ్బాక నియోజకవర్గ మేరు నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మిరుదొడ్డి



దుబ్బాక నియోజకవర్గం మేరు నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంతోష్, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, గౌతమ్, కార్యదర్శిగా జ్ఞానేశ్వర్, కోశాధికారిగా శ్రీనివాస్, సలహాదారులుగా లింగం, వెంకటేష్, తిరుపతి, చిత్తారి, రమేష్, వినయ్, శ్రీనివాస్, సంతోష్, శరత్, తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ఉపాధి లేక ఆర్థికంగా వెనుకబడిపోయిన మేరు కులస్తులకు ప్రభుత్వం కుట్టు మిషన్లు ఏర్పాటు చేసి కులవృత్తిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రెసిడెన్షియల్, ప్రభుత్వ పాఠశాల పిల్లలకు యూనిఫార్మ్ కుట్టే టెండర్లు మేర కులస్తులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దుబ్బాక నియోజకవర్గంలోని సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

- కమీషనర్ రూరల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి స్వామి

నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరిగా ఉంటుందని కమీషనర్ రూరల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి స్వామి, మర్కుక్ ఎంపీడీవో అఫ్జలుద్దీన్ అన్నారు. మంగళవారం మండలంలో ఎంపీవోగా విధులు నిర్వహించిన రాజలింగం పదవి విరమణ కార్యక్రమాన్ని మండల పరిధిలోని ఎర్రవల్లి సాముహిక ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 43ఏళ్లుగా బాధ్యతలు నిర్వహించి అందరితో కలిసి మెలసి ఉండి సాటి అధికారుల,ప్రజాప్రతినిధుల మన్ననలు పొందటమే కాకుండా ఉత్తమ ఎంపీడీవోగా పనిచేశారన్నారు. తోటి అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించి సహకరించారని అందుకుగాను వారికి కృతజ్ఞతలు అని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం, స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు ఎంపీవో కార్యాలయం సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఆరిఫా, మాజీ జెడ్పీటీసీ యెంబరి రామచంద్రం యాదవ్ ,పీఏసీఎస్ జగదేవపూర్ వైస్ చైర్మెన్ కమ్మరి బాలరాజు, మాజీ సర్పంచులు అచ్చంగారి భాస్కర్ ,మాధవి రాజిరెడ్డి, గాయత్రీ బాలనర్సయ్య, అశోక్, నాయకులు తుమ్మ కృష్ణ, ఉపసర్పంచ్ స్వామి, టీఏలు రాజు, కరుణాకర్ రెడ్డి, స్వామి, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, తదితరులున్నారు.



మహిళల అక్షరాస్యతతోనే దేశం అభివృద్ధి

- ప్రతి ఇంట్లో మహిళ చదువుకోవాలి
- క్రైస్తవ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జెర్ర ప్రతాప్

నవతెలంగాణ-సిద్దిపటరూరల్

మహిళల అక్షరాస్య తోనే దేశం అభివృద్ధి చెందుతుందని క్రైస్తవ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జెర్ర ప్రతాప్ అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవపూర్ కస్తూర్బా బాలికల పాఠశాలలో బాలల పరిరక్షణ హక్కులు సైబర్ నేరాలు బాల్యవివాహాలు బాల కార్మికుల నిర్మూలన వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో బాలికలు మహిళలపై అనేక అరాచకాలు అత్యాచారాలు జరుగుతున్నాయని వాటి నివారణ కోసం ప్రజలందరూ చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస అవుతూ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. బాల కార్మికుల నిర్మూల చట్టం పిల్లల రక్షణ కోసం వారి సమస్యలపై ఫిర్యాదు చేయడానికి చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. బాల కార్మికుల నిర్మూలన బాల్య వివాహాలు జరిగితే కలిగే పరిణామలపై బాలికలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెంబర్ అంజమ్మ ,ఆర్ఎంపీ డాక్టర్ రామచంద్రం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సమానత్వాన్ని పాటించాలి



నవతెలంగాణ-మనోహరాబాద్ స్త్ర అంటరానితనం చట్టరీత్యా నేరమని, గ్రామంలో ప్రతి ఒక్కరు ఒకే కుటుంబం మాదిరిగా కలిసిమెలిసి ఉండాలని తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గౌతజిగూడ గ్రామంలో సివిల్ రైట్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంకా అంటరానితనం కొనసాగుతుందా, హెూటల్ వద్ద రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతుందా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎవరైనా ఇతరుల హక్కులకు భంగం కలిగే విధంగా ప్రవర్తించవద్దన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ అన్న తమ్ముళ్ల మాదిరిగా కలిసిమెలిసి ఉండాలన్నారు. అంటరానితనం చట్టరీత్యా నేరమని, దానికి ఎవరైనా శిక్షార్హులేనని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుభాష్ గౌడ్, డిప్యూటీ తహశీల్దార్ కౌశిక్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ అనురాధ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్, వ్యవసాయ అధికారిని స్రవంతి,

చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-హత్నూర

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం రాత్రి మృతి చెందాడు. హత్నూర ఎస్సై సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని దౌల్తాబాద్ గ్రామానికి చెందిన పిల్లముల ప్రవీణ్(24) తన మిత్రులు జనార్ధన్, నర్సింలు, హరీష్, అనిల్‌తో కలిసి కారులో సంగారెడ్డికి వెళ్లి తిరిగి ఇంటికి బయల్దేరారు. ఈ క్రమంలో తుర్కల్ ఖానాపూర్ గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న టిప్పర్ అతివేగంగా వారి కారును ఢీకొట్టింది. దాంతో కారులో ఉన్నవారికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రవీణ్ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు సోమవారం రాత్రి మృతిచెందాడు. మృతుని తండ్రి వీరేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ఘనంగా దారం గురువారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో మంగళవారం బీజేపీ రాష్ట్ర నాయకులు దారం గురువారెడ్డి జన్మదినం పురస్కరించుకుని గజ్వేల్ బీజేపీ కార్యాలయంలో గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, బీజేపీ శ్రేణులతో కలిసి దారం గురువారెడ్డిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మనోహర్ యాదవ్ మాట్లాడుతూ దారం గురువారెడ్డి ప్రజా సమస్యలపై పోరాడుతూ, నిత్యం ప్రజాసేవలో మమేకమై మంచి గుర్తింపు పొందిన ఆయన తెలంగాణ రాష్ట్ర సమయంలో తన వంతు పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుడిక్యాల రాములు, నాగు ముదిరాజ్, బారు అరవింద్, కాశమైన సందీప్, మల్లేశం, ఏగొండ, తదితరులు పాల్గొన్నారు.

